VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

704912

సంపుటి 26 సంచిక 162 | విజయవాడ 7—10—76 గురువారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరునెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈరేటు అడ్వాన్సుగా చందా చెల్లించిన వారికి మాత్రమే వర్తించును

ఫైర్‌వర్క్స్ కార్మికులకు కనీస వేతనాల కమిటీ

మద్రాసు అక్టోబరు 6

అగ్గిపెట్టెలు ఫైర్ వర్క్స్ పరిశ్రమలలో పనిచేసే కార్మికుల కనీస వేతన పునర్వ్యవస్థీకరణపై సలహా ఇవ్వాల్సిందిగా ఆదుగురు సభ్యుల కమిటీని తమిళనాడు ప్రభుత్వం నియమించింది.

సోషలిజాన్ని బ్రిటన్ భరించ లేదట

తన్సర్వేటివ్ పార్టీ సభలో చర్చ తీరు

లండన్ అక్టోబరు 6

బ్రిటన్ సోషలిజాన్ని భరించలేదని నేడు యిక్కడ ప్రారంభమైన బ్రిటన్ కన్సర్వేటివ్ పార్టీ మహాసభలో పార్టీ అర్థిక ప్రతిపాది సర్ జాన్‌పెన్నీ హెచ్చరించారు

లేబర్ ప్రభుత్వం అహారం గృహ వసతికి యిస్తున్న సబ్సిడీలను, జాతీయకరణ విధానాలను ఆయన విపరీతంగా విమర్శించారు.

భవిష్యత్‌లో కాను ఎన్నికలు చేయబోయే ప్రభుత్వ విధానాన్ని 5000 మంది ప్రతినిధులుగల సభలో ఆయన ప్రతిపాదించారు

ఒక రక్షణ మినహా ప్రజా సౌకర్యాలపై అప్పులచేసే డబ్బును తీవ్రంగా కుదించి వేస్తామని అర్థులయినవారి అవసరాలపై చేసే ఖర్చును తగ్గించ బోమని ఆయన అన్నారు

పావెల్ సూచనకు బ్రిటిష్ ప్రభుత్వం తిరస్కృతి

లండన్ అక్టోబరు 6

ఆఫ్రికా జాతీయులను తన్నే 5 సంవత్సరాల్లో 3 కోట్ల పౌండ్ల ఖర్చుతో తాకి స్వంత దేశాలకు పంపివేయాలని మాజీరొరి పార్టీ నాయకులు ఇనోక్ పావెల్ చేసిన సూచన అర్థరహితమని బ్రిటన్ హోంశాఖ కార్యదర్శి మెర్లిన్ రీస్ నేడు ఇక్కడ తిరస్కరించారు

ఈ దేశం వదలి వెళ్ళదలిచై ప్రభుత్వం జారిని చర్చితి చేయడంగాని లొంగదీయడంగాని జరగదని రీస్ అన్నారు

పావెల్ మాటలకు కోపోద్రిక్తులైన కొంత మంది జర్నలిస్టులు అరెస్టు చేయాలని అటార్నీ జనరల్‌ను కోరారు

భారత్ బ్రిటన్‌ల మధ్య సమతూక వాణిజ్యం

ఛటోపాధ్యాయ, మైకేల్ ఫుట్ చర్చల్లో అంగీకారం

న్యూఢిల్లీ, అక్టోబరు 6

ఉభయ దేశాలమధ్య సమతూక వాణిజ్యాభివృద్ధికి వీలుగా వర్తకానికి సంబంధించినంతవరకు ఉత్పత్తులను ప్రాధాన్యతలనుగుర్తించాల్సిన అవసరతను భారత్, బ్రిటన్‌లు నేడు అంగీకరించాయి

భారత వాణిజ్య మంత్రి ప్రొఫెసర్ డి పి ఛటోపాధ్యాయ బ్రిటిష్ కామన్స్ సభ నాయకుడు మైకేల్ ఫుట్‌లమధ్య జరిగిన చర్చల సందర్భంగా ఈఅంగీకారంవ్యక్తం చేయబడింది

అమెరికాకు సోవియట్ తీవ్ర నిరసన

మాస్కో అక్టోబరు 6

గత శనివారం వాషింగ్టన్ సూపర్ మార్కెట్ వద్ద సోవియట్ దౌత్య కార్యాలయ ఉద్యోగిని కాల్చివేసినందుకు సోవియట్ యూనియన్ అమెరికాకు తీవ్రనిరసన తెలిపినట్లు నేడు టాస్ పేర్కొంది

సూపర్‌మార్కెట్ వద్ద దొంగతనం జరిగిన సందర్భంగా కాల్పులు జరిగాయి ఈ సందర్భంగా సోవియట్ దౌత్య కార్యాలయ ఉద్యోగి నికోలస్టివనోవ్ తలకు రెండుసార్లు తుపాకిగుళ్ళు తగిలాయని ప్రస్తుతం ఉద్యోగి వాషింగ్టన్ యూనివర్సిటీలో అస్పత్రిలో చికిత్స పరిస్థితిలో ఉన్నారని వాషింగ్టన్ పోలీసులు తెలిపారు

కాల్పులు జరిపిన వారిని బందించి తీవ్రంగా శిక్షించాలని సోవియట్ దౌత్య కార్యాలయం తెలిపిన నిరసనలో డిమాండ్ చేసినట్లు టాస్ తెలిపింది

ఉచిత ప్రవేశం

మద్రాసు అక్టోబరు 6

వన్యమృగ సంరక్షణ వారోత్సవం సందర్భంగా మద్రాసులోని మృగవనంలో ఈనెల 7 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంకాలం 5 గంటల వరకు ఉచిత ప్రవేశానికి అనుమతించారు.

44 వ రాజ్యాంగ సవరణ బిల్లు

మార్క్సిస్టుపార్టీ వైఖరి

మద్రాసు అక్టోబరు 6

44వ రాజ్యాంగ సవరణ బిల్లులో యే సంస్థనయినాసిద్ధవడట్టగా ప్రకటించేవిధంగా కాకుండా పార్లమెంటుకు కల్పించబడిందని మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ నంబూద్రిపాద్ అన్నారు

ప్రజా తర్కం, ప్రజా పోరాటంకూడా "జాతీయ వ్యతిరేక కార్యకలాపాల క్రింద నిషేధ విధంగా జాతీయ వ్యతిరేక కార్యకలాపాలను నిర్వచించడంజరిగిందనియన అన్నారు

మద్రాసులోమార్క్సిస్టుకమిటీ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు. సవరణ బిల్లు రాజ్యాంగం యొక్క ఫెడరల్ స్వభావానికి అనుగుణంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు పౌరుల ప్రాథమిక హక్కులపై దురాక్రమణ జరపడానికి యత్నం జరుగుతున్నదన్నారు

దేశాన్ని కేంద్రీకరణ చేసే పేరుతోనూ, బలపరిచే పేరుతోనూ సవరణ బిల్లును రూపొందించినవారు చేసిన మార్పులు ప్రతిపాదనలు ఉత్పత్తి వ్యతిరేక స్వభావం గలవని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

వివిధ యూనిట్లు స్వేచ్ఛగా వ్యవహరించడానికి అవకాశం కల్పిస్తేనే దేశ ఐక్యత బలపడుతుందని, సదుద్దేశంతో మనుతుందని స్వాతంత్ర్య పోరాట అనుభవంలో రుజువైందని, ఇందుకోసం రాష్ట్రాలకు విస్తృతాధికారాలు వుండాలని భారత జాతీయ కాంగ్రెస్ కరాచీ మహాసభ తీర్మానంలో ఈ విషయాన్ని అమోదించడం జరిగిందని ఆయన అన్నారు.

తన గడువు ముగిసిన పార్లమెంట్ అతి ముఖ్యమైన మార్పులను తీసుకురావడానికి యత్నించడం విడ్డూరంగావున్నదన్నారు

ఇలాటి మార్పులను హడావిడిగా తీసుకురావాల్సిన వ్యతిరేకించాలని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు

తమ పార్టీ ప్రస్తుత రాజ్యాంగాన్ని మార్చాలని కోరుతూనే, అదే సమయంలో ఈ సవరణ బిల్లును వ్యతిరేకించడంలో ఎలాటి పైరుద్దేశం లేదన్నారు

శాసనబద్ధమైన అధికారం ప్రజల చేతుల్లో వుండాలని తమ పార్టీ కోరుకుంటున్నదన్నారు.

ఇరాన్‌కు ఫ్రాన్సు ఆయుధాలు

పారిస్ అక్టోబరు 6

ఫ్రాన్సుమండికూడా ఆయుధాలను కొనుగోలు చెయ్యమన్నట్లు ఇరాన్‌రాజు షా తెలిపారు ఆయుధాలను కొనుగోలు చేసుకునే పనరులకు ఒక దేశం మాత్రం పరిమితంగా ఉండరాదన్న విషయమై ఈ తర్కం తీసుకున్నారు అమెరికాను దృష్టిలో ఉంచుకొని పై విషయం తెలిపారు ఇంతకు ముందు అమెరికామండిమాత్రమే ఇరాన్ ఆయుధాలను కొనుగోలు చేసేది

ఫ్రెంచి రేడియో కిచ్చిన ఇంటర్వ్యూలో ఫ్రెంచి ఆయుధాలను కొనుగోలు చెయ్యాలనుకుంటున్నారా అని ప్రశ్నించగా అవును నేను నావనరులకు పరిమితి విధించ దలచుకోలేదు' అని ఇరాన్ షా అన్నట్లు తెలిపారు.

ఆయుధాలు కొనుగోలు చెయ్యడంలో అభ్యర్థిని వ్యక్తం చేసినట్లు ఏ ఒక్కరూ ఆదేశ భవిష్యత్తును పదులు కోలేరన్నారని తెలిపారు

థాయ్‌లాండ్‌లో సైనిక కుట్ర

బాంకాక్, అక్టోబరు 6

థాయ్‌లాండ్ రక్షణ మంత్రి సంగద్ థలయా నేడు సైనిక కుట్ర జరిపి, అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు

అతివాద మితవాద పక్షాల మధ్య వీధి పోరాటం జరిగిన అనంతరం ఆయన అధికారాన్ని హస్తగతం చేసుకున్నారని థాయ్‌లాండ్ రేడియో అన్నట్లు ఎ. పి. విలేకరి రాస్తున్నారు

బాంకాక్‌లోని కామనవెల్త్ యూనివర్సిటీలో జరిగిన వీధి పోరాటంలో కనీసం 30మంది మరణించారు.

అక్కడి సాయుధ పోలీసులను కామనవెల్త్ విద్యార్థిదళాలు ఎదుర్కొని అడుగుబంధపాటు పోరాడారని రాయిటర్ విలేకరి తన్నం

నేటి ప్రమోద్ ఒకరోజు ప్రభుత్వం అంతమైందని, మంత్రివర్గంలోని మధ్యేమార్గవాదుల పక్షవాదులను తొలగించాలని మితవాదులు డిమాండ్ చేయడంతో అంతర్యుద్ధం ప్రారంభమై నేటి ప్రభుత్వం కూలిపోయిందని రాయిటర్ విలేకరి రాస్తున్నారు

అనంతరం జాతీయ సంస్కరణమండలి దేశమంతటా మార్షల్‌లా ప్రకటించింది రాజ్యాంగాన్ని రద్దు చేసింది

నిరాయుధీకరణ సమస్యపై ఐ. రా. స. ప్రత్యేక సమావేశం

సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికో వెళ్లడి

జెనెవ్స్, అక్టోబరు 6

సంపూర్ణ నిరాయుధీకరణకు పన్నాహకంగా అ సమస్యపై ఐ. రా. స. ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదనకు సోవియట్ యూనియన్ సుముఖంగా వున్నదని విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో స్పష్టీకరించారు

కొలంబో జరిగిన మహాసభ సందర్భంగా యుగోస్లావియా అధ్యక్షులు టిటో చేసిన ప్రతిపాదనకు తమ్మతిపాదన అనుగుణంగా వున్నదని ఆయన అన్నారు

నిస్సహకరణ తమ్మతిపాదన అనుగుణంగా సోవియట్ యూనియన్ సుముఖంగా వున్నదని ఆయన అన్నారు

గ్రోమికో సంతృప్తి వ్యక్తం చేశారని ఎ ఎస్ పి విలేకరి రాస్తున్నారు.

అకారు, ఇస్పాస్‌ల స్వాతంత్ర్యసన్నాహం

జకార్తా అక్టోబరు 6

ఆఫ్రికాలోగల విదేశ్రాంతి పంపబడైన అకారు ఇస్పాస్ ఖాతరుచేసే సంవత్సరం స్వాతంత్ర్యం పొందే సన్నాహాలలో వున్నాయి

సోమాలియా ఇథియోపియాల మధ్య ఎడెన్ అఖాతంలోగల తమ ప్రాంతంలో 280,000 మంది నివసించుతున్నారు

కలకత్తా గోడౌనులో అగ్ని ప్రమాదం

కలకత్తా అక్టోబరు 6

కలకత్తాలోని ఒక గోడౌన్‌లో పెద్ద అగ్నిప్రమాదం సంభవించి గోడౌన్ నేలమట్టం అయింది.

గోడౌన్‌లో రబ్బరు వస్తువులు తదితర వస్తువులు ఉన్నాయి.

అగ్ని మానవ దళాలు హౌరా పోలీసు కాలుగు గంటల పాటు పోరాడి మంటలను అదుపులోకి తెచ్చాయి

అగ్నిప్రమాదంలో మనుషులకు ఎలాటి ప్రమాదం జరగలేదు

అంతర్జాతీయ పరిస్థితిపై భారత్-అరబ్ ఎమిరేట్స్ బావసారూప్యత

అబుదాబి అక్టోబరు 6

అంతర్జాతీయ పరిస్థితిపై భారత్-అబుదాబీల మధ్య పూర్తిగా ఏకాభిప్రాయం వుంది

రెండు దేశాల మధ్య ఆర్థిక యితర రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలనుఇంకా పటిష్టం చేసుకోవాలనే కోరిక అబ్ ఎమిరేట్స్ భారత్‌కు మధ్య నిన్న నేడు జరిగిన అధికార చర్చలలో ప్రస్ఫుటమయింది

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నాలుగురోజుల అధికార పర్యటనకు ఇక్కడికి వచ్చిన సందర్భంగా అబ్ ఎమిరేట్స్ అధ్యక్షులు షేక్ జాయిద్‌తో చర్చలు జరిగాయి వీరితోపాటు మంత్రుల స్థాయి అధికారులు కూడా చర్చలుజరిపారు భారత్ ఉభయ దేశాలు మాత్రమే ఆఫ్రికా ఇంకా కొన్ని ప్రాంతాలలోని పరిస్థితిని చర్చించడం జరిగింది

1976 జనవరిలో అధ్యక్షులు జాయిద్ రెండు ప్రతినిధి వర్గాలు ఏకీభావం వ్యక్తం చేశారు,

భారత, ఎమిరేట్స్‌ల మధ్య విస్తృత సహకారానికి నిర్దిష్ట ప్రతిపాదనలు రూపొందించాలని అంగీకరించారు.

రిషికేష్ ప్రాజెక్టుకు సాయం

భారత్‌లోని ప్రాజెక్టులకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సహాయం విషయం మంత్రుల అధికారుల స్థాయి సమావేశంలో చర్చకు వచ్చింది

రిషికేష్‌లోని జలవిద్యుత్ ప్రాజెక్టుకు బాగ్దాదు చేసిన రు 15 కోట్ల సహాయాన్ని త్వరలోనే విడుదల చేయటానికి ఎమిరేట్స్ ప్రతినిధివర్గం అంగీకరించింది ఇతర ప్రాజెక్టుల విషయం కూడా పరిశీలించేందుకు అంగీకరించింది,

భారత్ తరపున చర్చల్లో మంత్రి మొహమ్మద్ షఫీఖురేషీ శ్రీ కె దాదాదంద్రన్ రాష్ట్రపతి కార్యదర్శి ఎమిరేట్స్‌లోని భారత రాయబారి శ్రీ ఎం హెచ్. అన్సారీ పాల్గొన్నారు

లక్నో లో అఖిలభారత ఉర్దూ అకాడమీల మహాసభ

రాష్ట్రపతిచే ప్రారంభం

లక్నో అక్టోబరు 6

నవంబరు 6 వ తేదీ నుండి జరిగే ప్రపథమ అఖిలభారత ఉర్దూ అకాడమీల మహాసభకు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభోత్సవం చేస్తున్నట్లు ఉత్తరప్రదేశ్ ఉర్దూ అకాడమీ అధ్యక్షురాలు బేగమ్ హమీదా హబీబుల్లా (యం పి) తెలిపారు

ఈ మహాసభ రెండు రోజులపాటు జరుగుతుంది,

మహాసభలో కర్నాటక పశ్చిమ బెంగాల్, ఆంధ్ర ప్రదేశ్ బీహార్ మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ ఉర్దూ అకాడమీల ప్రతినిధులు పాల్గొంటారు

ఈ మహాసభ ఉర్దూ భాషా అభివృద్ధికి సంబంధించిన సమస్యలను చర్చిస్తుంది

పాలు అమ్మే స్వయంచలిత యంత్రాలు

మద్రాసు అక్టోబరు 6

పాల వినియోగదార్లు ఇక బూతులవద్ద రాయబడిన క్యూలలో నిలబడాల్సిన అవసరంలేదు

మూడు నెల్లో మద్రాసు నగరమంతటా పాలు అమ్మే స్వయం చలిత యంత్రాలు అవతరిస్తాయి

జాతీయ పాడి అభివృద్ధి కార్పొరేషన్ రూపొందించిన 25 స్వయం చలిత యంత్రాలను వెంకటాచలే నవి చురుకుగా సాగుతున్నవి మూడు నెల్లో నవి పూర్తి అవుతుందని తమిళనాడు పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎల్ ఎం మెనెజెస్ సమాచారాలు చెప్పారు.

పాలు కూడా దొరకగా అమ్మే అవకాశం లభించక పుట్టు ఎందుచేత నగా ఈ పద్ధతి ద్వారా పాలు ఏ సమయంలో నయినా అమ్మవచ్చు

ప్రపంచ బ్యాంకు పరపతి విధానంపై వర్ధమాన దేశాల నిశిత విమర్శ

మనీలా అక్టోబరు 6

అప్పులిచ్చే పద్ధతిని కఠినతరం చేస్తూ ప్రపంచ బ్యాంకు యిటీవల తీసుకున్న తర్కాలను వర్ధమాన దేశాలు నేడు యిక్కడి బ్యాంకు వార్షిక సమావేశంలో తీవ్రంగా విమర్శించాయి

అప్పులు యిచ్చే పద్ధతిని కఠినం చేయని పక్షంలో ఇది ఒక వాణిజ్య బ్యాంకుగా మాత్రమే మిగిలిపోగలదని నేటి సమావేశంలో మలేసియా, గినీ మారిషస్, లాటిన్ అమెరికా దేశాలు విమర్శించాయి

మూడు నెలల కొకసారి పదే పదే సమీక్షించాలని, మరణంతో కూడిన అప్పులివ్వాలని యిటీవల బ్యాంకు నిర్ణయించింది వర్ధమాన దేశాల అవసరాల కనుగుణంగా అప్పులిచ్చే పద్ధతి వుండాలని ఈ దేశాలు డిమాండ్ చేశాయి

ప్రధాన హక్కుగా అంగీకరించబడిన దక్కుపొందే ప్రత్యేక హక్కును గతరెండు సంవత్సరాల కాలంలో సవరించి వర్ధమాన దేశాల విమర్శలలో సాధారణ అభిప్రాయంగా వుంది

కౌల్, సేన్‌ల ఎన్నిక

అంతర్జాతీయ ద్రవ్యనిధి డైరెక్టర్ల బోర్డుకు శ్రీ ఎం జి కౌల్, ప్రపంచ బ్యాంకు డైరెక్టర్ల బోర్డుకు డాక్టర్ ఎస్ ఆర్ సేన్‌ల నేడు ఎన్నికయ్యారు.

1975 లో ద్రవ్యనిధి డైరెక్టర్ బోర్డుకు ఎన్నికైన రిజర్వు బ్యాంకు మాజీ గవర్నరు స్థానంలో శ్రీ కౌల్ వుంటారు

గత ఐదు సంవత్సరాలుగా ప్రపంచ బ్యాంకు డైరెక్టర్ల బోర్డులో వున్న డాక్టర్ సేన్ తిరిగి ఎన్నికయ్యారు

వీరిద్దరు భారత్‌కే కాకుండా బంగ్లాదేశ్ శ్రీలంకలకు కూడా ప్రాతినిధ్యం వహిస్తారు.

చైనా దరఖాస్తు పరిశీలన

మనీలా, అక్టోబరు 6

అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థలో చేరడానికి చైనా దరఖాస్తు చేస్తే అమెరికా సానుకూలంగానే పరిశీలిస్తుందని, అయితే తైవాన్‌ను బహిష్కరించడానికి చేసే యత్నాలను గట్టిగా ఎదుర్కొంటుందని అమెరికా ఆర్థిక మంత్రి విలియం సైమన్ నేడిక్కడ తెలిపారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ప్రపంచ బ్యాంకు సంయుక్త వార్షిక సమావేశంలో పాల్గొనడానికై వచ్చిన సైమన్ రూరకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చైనా ప్రజా రిపబ్లిక్ గనుక అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థలో చేరడానికి కోరుకుంటూ ఆ దరఖాస్తును పాసుకూలంగా చూడడం జరుగుతుందని అన్నారు.

అయితే ఆ సంస్థనుండి తైవాన్‌ను బహిష్కరించాలని జపాన్ ప్రయత్నాలను పూర్తిగా ఎదుర్కొనడం జరుగుతుందని తెలిపారు.

క్రిందటివారం, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ప్రపంచ బ్యాంకు సంయుక్త మహాసభప్రారంభంగాలోపేముందు తైవాన్‌ను భవిష్యత్‌లోనైనా కోరుతూ అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జోహాన్సన్ విట్టిరీన్‌కు చైనా సందేశం పంపడం జరిగింది.

గత మూడు సంవత్సరాల్లో చైనా ఆ విధంగాకోరడం యిది రెండోసారయింది

అయితే ఇటీవల చైనా పంపిన సందేశంలో తైవాన్ ప్రతినిధులు చైనాకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లుగా గుర్తించిన వర్గాని కోరడం జరిగింది

ఆఫ్రికా దేశాలపై విదేశీ రుణభారం

ఆఫ్రికా దేశాలు విదేశీ రుణభారంతో సతమత మవుతున్నాయని పెట్టుబడి సతకాలన్నీ స్వదేశంలో నియంత్రణ చేయబడుతున్నాయని సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ ఆర్థికమంత్రి పేరిం మేరీ క్రిస్టియన్ గోలర్ అన్నారు

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వార్షిక సమావేశంలో ఆఫ్రికన్ దేశాల తరపున ఆమె మాట్లాడుతూ ఇటీవలి సంవత్సరాల్లో ఆఫ్రికా అభివృద్ధి తీవ్రంగా దెబ్బతిన్నదని అన్నారు

ఆఫ్రికాలో విదేశీ ఋణం 1967లో 32 కోటి డాలర్లు వుండగా 1974 సంవత్సరానికి 485 కోట్ల డాలర్లకు పెరిగి పోయిందని అన్నారు ఆఫ్రికన్ దేశాలు ఎగుమతుల ద్వారా ఆర్జించిన దానిలో 20 శాతం ఇస్తున్న రుణాలకు వడ్డీల క్రింద చెల్లించడానికే సరిపోతుందని ఆమె తెలిపారు.

300 మంది పత్రికా విలేకరులు

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వార్షిక వార్తలను సేకరించడానికి దాదాపు 300 మంది పత్రికా విలేకరులు హాజరయ్యారు

వారిలో 13 సంవత్సరాల బాలుడుకూడా వున్నాడు

తైవాన్‌కు చెందిన ఈ బాలుని పేరు రోక్సన్ గో, తన స్కూలు పత్రిక వేణువుకు వార్తలు సేకరిస్తున్నాడు ఇతను మనీలా అమెరికన్ పాఠశాలలో చదువుతున్నాడు

ఇంటర్మీడియట్ వరకు బాలికలకు ఉచిత విద్య

మహిళా విద్యామండలి సూచన

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, అక్టోబరు 6

ఇంటర్మీడియట్ కోర్సులవరకు బాలికలకు ఉచిత విద్య పాఠశాలల్లో కల్పించాలని రాష్ట్ర మహిళా, బాలికల విద్యామండలి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది

పునర్ వ్యవస్థీకరించబడిన ఈ మండలి చైర్మన్ శ్రీ ఈశ్వరీబాయి (ఎం. ఎల్. ఎ) నేడిక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ ఇటీవల జరిగిన మండలి సమావేశం ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావాలని తీర్మానించిందని తెలిపారు

ప్రతి కాలేజీలోను కనీసం ఒక మహిళా హాస్టల్ కలిగి, పాంపిక, మహిళా వసతిగృహాలకు తగిన నిధులను కేటాయించాలని కూడా మండలి సూచించిందని ఆమె తెలిపారు

బాలికలకు పరీక్షఫీజులను మినహాయించాలని ప్రైవేటుగా పరీక్షలకు హాజరయ్యే బాలికలకు అపెండెక్సు ఫీజు పరీక్ష ఫీజు కూడా మినహాయించాలని సిఫార్సు చేసింది

రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో బాలికలకు పాలిటెక్నిక్‌లు కావాలని, పాఠశాలల్లో బాలికలకు స్కాలర్‌షిప్‌ల సంఖ్య పెంచాలని కూడా సూచించింది

బాలికల పాఠశాలలు అద్దె భవనాల్లో వుండటము, కొన్ని కిరాయివసతులోవున్న పరిస్థితి దృష్ట్యా బాలికల నిమిత్తమైన విద్యాశాఖకు రుణాలు యిచ్చేందుకు ప్రభుత్వ బ్యాంకులను, జీవితబీమా సంస్థను కోరాలని మండలి సూచించింది

మరొక తీర్మానంలో పాఠశాలలు ప్రారంభించే తరుణంలో ఉచిత పిల్లలకు పుస్తకాలు, దుస్తులుకొనుగోలుచేసేందుకుపీలుగా ప్రభుత్వ ఉద్యోగులకు ఇతరులకు రుణాలు ఇచ్చుటకు బ్యాంకులు ముందుగా రావాలని కోరింది

బాలికల పాఠశాలలు, హాస్టళ్ళ పరిస్థితిని పరిశీలించుటకు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పర్యటించుటకు తాను అనక్తితో వున్నట్లు శ్రీమతి ఈశ్వరీబాయి పత్రికా గోష్ఠిలో తెలిపారు,

గ్రామీణ కార్మిక స్త్రీలకు వయోజన విద్యా పథకాన్ని రూపొందించాలని ప్రతి విద్యార్థికి నెలకు రు 10 స్టయిపెండ్ ఇవ్వాలని కూడా మండలి మరొక తీర్మానంలో కోరింది

విద్యాశాఖమంత్రి శ్రీ యం వి కృష్ణారావును కలుసుకొని ఈ తీర్మానాలను వివరించినట్లుగా ఆమె తెలియ చేశారు

ఏడవ ప్రణాళిక చివరినాటికి 183 లక్షల ఎకరాలకు నీరు

మంత్రి శ్రీ కృష్ణమూర్తి వాయుడు ప్రకటన

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాదు అక్టోబరు 6

ఏడవ పంచవర్ష ప్రణాళిక చివరినాటికి రాష్ట్రంలో మొత్తంకోటి 83 లక్షల ఎకరాల భూమినీటి పారుదల (ఇరిగేషన్)సౌకర్యం కల్పించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఒక గణనీయమైన ఇరిగేషన్ పథకాన్ని తలపెట్టింది ఈ పథకానికి 1117 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు

ఇరిగేషన్‌శాఖ మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు నేడిక్కడ విలేకరుల తోటి మాట్లాడుతూ పై విషయం తెలిపారు.

రాష్ట్రంలో వ్యవసాయానికి యోగ్యంగా వున్న భూమిలోకోట్ల ఎకరాల్లో 2 కోట్ల 25 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాన్ని కల్పించే అవకాశముందని చెప్పారు.

రేవ పంచవర్ష ప్రణాళికాంతానికి 1 25 కోట్ల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యం కల్పించ బడుతుందని ఇప్పటికే కోటి ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యం కల్పించామని మంత్రి తెలిపారు

మొదటి పంచవర్ష ప్రణాళికా నాటికి 48 లక్షల ఎకరాలకు మాత్రమే ఇరిగేషన్ సౌకర్యం ఉండేది. తొలి పంచవర్ష ప్రణాళికాంతానికి అది 60 లక్షల ఎకరాలకు పెరుగుతుంది రేవ పంచవర్ష ప్రణాళిక చివరి నాటికి అది రెట్టింపు అవుతుందని శ్రీ కృష్ణమూర్తినాయుడు అన్నారు

ఇరిగేషన్ సౌకర్యం క్రింద కేంద్ర ప్రభుత్వ రేటాయింపులు లేకపోయినప్పటికి అదనంగా రెవిన్యూ (ఆదాయం) రాబడం వల్ల ఇది సాధ్యపడుతోందని చెప్పారు

రేవ పంచవర్ష ప్రణాళికలో నిర్ణయించిన ఇరిగేషన్ పథకాలు పూర్తి అయిన వెంటనే రేవ ప్రణాళికలో చేపట్టవలసిన పథకాలను రూపొందించి తయారుగా ఉంచాలని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టుల ఉస్మానియాల్లో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆదేశాలను ఎంపినట్లు తెలిపారు

అర్థిక వనరులు యం కాలు, పథకంగా అందినట్లయితే గతంలోమిగిలిపోయిన లేక మానిన పథకాలు మైనర్ మేజర్ ఇరిగేషన్ రంగాల్లో అనుకున్న పనులూ పూర్తిచెయ్యడంలో ఎలువంటి ఇబ్బంది ఉండదన్న అభిప్రాయాన్ని ఇరిగేషన్ మంత్రి వ్యక్తం చేశారు

లిఫ్టు ఇరిగేషన్ పథకాలు, వీటిని వెలికి తీసే పథకాలు కూడా ముమ్మరంగా చేపట్టనున్నట్లు తెలిపారు

ఈ సంవత్సరం ఇరిగేషన్‌కుగాను రు 85 కోట్లు, వచ్చేసంవత్సరం వందకోట్ల రూపాయలు ప్రభుత్వంఅప్పుచేయనున్నట్లు మంత్రి ప్రకటించారు

వెనుకబడినజిల్లా అయిన ఒక శ్రీకాకుళం జిల్లాలోనే వంద కోట్ల రూపాయలతో ఇరిగేషన్ ప్రాజెక్టును చేపట్టినట్లు ఇరిగేషన్ మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు తెలిపారు

ఈ మొత్తంలో వంశధార ప్రాజెక్టు మొదటిదశ నిర్మాణంలో 60 నుండి 65 కోట్ల రూపాయలు యు యూరపు ప్రాజెక్టుకు 15 నుండి 40 కోట్ల రూపాయలు అప్పు చేసినట్లు తెలిపారు

వంశధార ప్రాజెక్టు రెండవదశ నిర్మాణానికి 40 నుండి 45 కోట్ల రూపాయల వరకు అప్పువుతుందని, నిర్మాణ కార్యక్రమం అప్పుడే చేపట్టినట్లు చెప్పారు జిల్లాలో ఇతర ప్రాజెక్టులను గూర్చి మాట్లాడుతూ అంతరాయ ప్రాజెక్టుకు కోటి రూపాయలు, వెంగళరావు ప్రాజెక్టుకు రు 7 కోట్లు మద్దివలస ప్రాజెక్టుకు రు. 8 కోట్లు అప్పువుతుందని చెప్పారు.

వంశధార ప్రాజెక్టుకు కేటాయించిన రు 4 కోట్లతోనే మొత్తం ఈ సంవత్సరం 6 కోటిరూపాయల పైన పేర్కొన్న ప్రాజెక్టులకు కేటాయించినట్లు మంత్రి తెలిపారు

ప్రపంచయుద్ధం కలలు కంటున్న చైనా మంత్రి

ఐ. రా. స.లో సోవియట్‌పై విమర్శ తీరు

ఐ. రా. స అక్టోబరు 5

అమెరికా సోవియట్‌లమధ్య యుద్ధం జరుగుతుందనీ ప్రపంచ బ్యాంకింగ్‌యుద్ధం జరిగే ప్రమాదం పెరుగు తున్నదనీ ప్రజలంతా అందుకు సిద్ధంగా వుండాలని చైనా విదేశాంగ మంత్రి చియావుకువాన్ హుతా నేడు ఐ. రా. స.లో అన్నారు

గత సంవత్సరం యూరోపులో ప్రజాపక్షాన్ని అప్పజెప్పాండవు.

ప్రయోగికంగా నగరంలో నెలకొల్పబడిన యంత్రాలు సంపూర్తి కరంగా పని చేస్తున్నాయని ఆయన తెలిపారు

దోపిడీ అయంత్రంలో పేద దోపిడీ విలువకు పరిశోధన సాధన వినియోగాలు పట్టుకోవచ్చు ఎయిర్‌కండిషన్ పొగ్గ కర్మాలు గల ఈ యంత్రంలో పేదలకు పాలు వుంటాయి

అమెరికా సోవియట్ అతి పెద్ద అంతర్జాతీయ పీఠికలు, పనికిరాని దోపిడీదారులనీ, ప్రపంచ యుద్ధానికి సృష్టికర్తలనీ ఆయన అన్నారు

ఆఫ్రికాలో దక్షిణప్రాంతం పరిస్థితి యీ రెండుదేశాల కోట్యంవల్ల సంక్లిష్టమౌతున్నదని అన్నారు

యూరోపు దిక్కులేని దానిగాచేసి, విభజించి కొద్ది కొద్దిగా కబళిస్తూ మొత్తం అందాన్ని సోవియట్ స్వాహా చేయచూస్తున్నదని అన్నారు.

అమెరికా సోవియట్‌లు అతి పెద్ద అంతర్జాతీయ పీఠికలు, పనికిరాని దోపిడీదారులనీ, ప్రపంచ యుద్ధానికి సృష్టికర్తలనీ ఆయన అన్నారు

ఆఫ్రికాలో దక్షిణప్రాంతం పరిస్థితి యీ రెండుదేశాల కోట్యంవల్ల సంక్లిష్టమౌతున్నదని అన్నారు

మద్రాసు ఔటర్ హార్బర్‌లో ఇద్దరి అరెస్టు

మద్రాసు అక్టోబరు 6

మొన్న ఇక్కడి ఔటర్ హార్బర్‌లో బోటుపై పట్టిన ఇద్దరు వ్యక్తులను కస్టమ్స్ అధికారులు అరెస్టుచేశారు వారు దొంగ సారాయి, సిగరెట్లు కొనుగోలు చేసేందుకు వచ్చారు

బోటునుండి 9 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు వారివద్దనున్న మొ

విశాలాంధ్ర

1976 అక్టోబరు 7 గురువారం

వర్ధమాన దేశాలు : అమెరికా వైఖరి

బహుళజాతి సంస్థల దోపిడీనుండి విముక్తి చెంది స్వావలంబన దిశగా జాతీయార్థిక వ్యవస్థలను అభివృద్ధి చేసుకొనేందుకు వర్ధమాన దేశాలు యిటీవల సంఘటితంగా జరుపుతున్న కృషిపట్ల సామ్రాజ్యవాద, సయా వలసవాద శక్తులు ఎప్పుడూ ద్వేషభావంతోనే వుంటున్నాయి. ఐ. రా. స. అంక్టాడ్ తదితర అంతర్జాతీయ వేదికలపై వర్ధమాన దేశాల అభివృద్ధి ప్రయోజనాల కనుగుణ్యంగా నూతన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన చర్చల్లో వారి ఈ శత్రువైఖరి బహిరంగంగా వ్యక్తమవుతోనే వుంది. ఈ విషయంలో పై వేదికలలో వర్ధమాన దేశాలపట్ల సానుభూతితో అత్యధికామోదం పొందిన తీర్మానాలను ససేమిరా త్రోసిరాజన్న ధోరణినే అనుసరిస్తూ వున్నారు. పైగా ఈ తీర్మానాలకు యిలా లభించిన విస్తృతామోదాన్ని "ముఠాబందీ ఓటింగ్" అని దురహంకారంతో హేళనలకు, ఈసడింపులకు దిగుతున్నారు.

నూతన అంతర్జాతీయవ్యవస్థ ఏర్పాటుకై ఆనాటికానాటికి అధికాధికంగా వ్యక్తమవుతున్న కోర్కెను అమెరికా సామ్రాజ్యవాదం మొండిగా ప్రతిఘటించడమే గాక ఆ లక్ష్య సాధనకై ఏర్పడుతున్న సమైక్యతకు చిచ్చుపెట్టడానికి తన చేతనైనదంతా చేస్తూనే వుంది. పేద, ధనిక దేశాలమధ్య పెరుగుతున్న అంతరాలపై కలబొల్లి మొసలి కన్నీళ్ళెంత వర్షించినా దాని నిరోధానికి, నిర్మూలనకు చేసే ఏ నిర్దిష్ట ప్రతిపాదననైనా వ్యతిరేకించడం దాని కుటిల నీతిగా వుంది. తాజాగా మనీలాలో జరుగుతున్న ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థల వార్షిక సమావేశంలో అమెరికా ఆర్థిక మంత్రి విలియంసిమోన్ ప్రసంగం పై ధోరణిలోనే సాగింది.

వర్ధమాన దేశాల అభివృద్ధికి గాని, అందుకు దోహదం చేసే ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి గాని పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలలో-అంటే బడా పెట్టుబడిదారీ దేశాలలో-స్థిరత్వం అవసరమని ఆయన మరో కుతర్కం లేవదీశారు. సభ్య వర్ధమాన దేశాల అభివృద్ధికి తోడ్పడే కార్యకలాపాలను చేబట్టడానికి ప్రపంచ బ్యాంక్ పెట్టుబడులను పెంచవలసిన అవసరాన్ని ఆ సంస్థ అధ్యక్షులు రాబర్ట్ మెక్‌నమారా ప్రస్తావించిన దానికి సమాధానంగా సిమోన్ ఈ ప్రతివాదం చేశారు. పైగా ప్రపంచ బ్యాంక్ పెట్టుబడులను పెంచడంకన్నా అది ప్రస్తుతం చేస్తున్న రుణ సాయాన్ని పొందుతున్న దేశాలు ఎంత సమర్థవంతంగా వినియోగించుకుంటున్నాయో పరిశీలించి దానిని మెరుగు పరచే విషయంలో చర్యలు తీసుకోవాలని ప్రత్యామ్నాయ సూచన చేశారు. ద్రవ్యోల్బణాన్ని నిరోధించేందుకు అభివృద్ధి చెందిన దేశాలలో జరుగుతున్న కృషికి అంతరాయం కలిగించే ప్రతిపాదనలను అంగీకరించడం సాధ్యం కాదని మొరటుగా త్రోసిపుచ్చారు.

ఈ సమావేశంలో పాల్గొంటున్న వర్ధమాన దేశాల ప్రతినిధులు భారత్ ప్రతినిధివర్గ నాయకులు, ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో సహా రుణసాయం పెంపుకు చేసిన "విజ్ఞప్తులన్నీ" చెవిటివానిముందు శంఖం ఊదినట్లుండటంలో ఆశ్చర్యం లేదు. ప్రపంచ బ్యాంక్ యిప్పుడిస్తున్న రుణ సాయమైనా వర్ధమాన దేశాలు స్వావలంబన దిశగా అభివృద్ధి చెందేందుకు వీలు కలిగించే రంగాలకు అందడంలేదు. 1975-76 లో ఈ దేశాలకు బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థలందచేసిన మొత్తం 663 కోట్ల డాలర్లలో కేవలం 60 కోట్ల డాలర్లు మాత్రమే-అంటే 10 శాతం - పరిశ్రమలకు యిచ్చింది. ఇందులో మధ్యతరహా, లఘుపరిశ్రమలు కూడా వున్నాయంటే కీలక రంగాలకెంతగా ఈ "సహాయం" అందిందో అర్థం చేసుకోవచ్చు.

ప్రపంచ బ్యాంకు వైఖరి మొదటినుండీ వర్ధమాన దేశాలు స్వావలంబనకు దోహదం చేసే కీలక, భారీ పరిశ్రమల రంగంలో కేంద్రీకరించడానికి ప్రతికూలంగానే వుంది. వ్యవసాయం, కోళ్ల పెంపకం వగైరా కార్యక్రమాలను చేబట్టి దారిద్ర్యాన్ని నిర్మూలించడం ఈ దేశాల ప్రథమ కర్తవ్యంగా వుండాలన్నది దాని సిద్ధాంతం. సాంప్రదాయక ఎగుమతులను పెంచుకోడం ద్వారా విదేశీ వాణిజ్యంలో లోటును పూడ్చుకోవాలన్నది అది యిచ్చే సలహా.

ఎగుమతుల పెంపువల్ల వర్ధమానదేశాల సమస్యలు పరిష్కారం కావు. పెట్టుబడిదారీ దేశాల ఆర్థిక, ద్రవ్యసంక్షోభాలు తీవ్రతరమైన సందర్భాల్లో వాటికి వర్ధమాన దేశాల నుండి జరిగే ఎగుమతుల విలువ పడిపోవడం, అదే సమయంలో దిగుమతుల విలువ పెరగడం వల్ల వీటి పరిస్థితి మరింత క్లిష్టమవుతోంది. వర్ధమానదేశాలు వినిమయంలో కోతపెట్టి కడుపు కాల్చుకొని ఎగుమతుల పెంపుకై చేసిన కృషి అంతా ఈ విషవలయం వల్ల నిష్ప్రయోజనకరంగా తయారవుతోంది ఈవాస్తవాన్ని శ్రీ సుబ్రహ్మణ్యం తన మనీలా ప్రసంగంలోకూడా ప్రస్తావించారు. ప్రపంచ పెట్టుబడిదారీ విష కౌగిలినుంచి పూర్తిగా విడివడినప్పుడే వర్ధమాన దేశాల స్వావలంబన లక్ష్యం నెరవేరడం కాని, విదేశీ వాణిజ్యంలో వారికి న్యాయం సమకూడే ఏర్పాట్లు రూపొందించడంకాని సాధ్యం కాదని మొరటుగా త్రోసిపుచ్చారు.

తమ తమ జాతీయ స్వాతంత్ర్య సార్వభౌమాధికారాలను పటిష్టం చేసేందుకు ఆర్థిక రంగంలో స్వావలంబన లక్ష్యాన్ని సాధించేందుకు తరుణ దేశాలు కృత నిశ్చయంతో ముందుకు వెళుతున్న కొద్దీ సామ్రాజ్యవాద సయాపలసవాద శక్తులతో సంఘర్షణ తీవ్రతరమవుతుంది. సోషలిస్టు, జాతీయ విముక్తి ఉద్యమ, శాంతి శక్తులు అంతకంతకూ సమైక్యతతో వ్యవహరిస్తూ సామ్రాజ్యవాదాన్ని త్రిప్పికొట్టడం సాధ్యం.

[illegible] 361.8 కాగా, 1974.75 నాటికి (1961 నాటి ధరల ప్రకారం) రు. 341.4 లు మాత్రమే వుంది అంటే, మొత్తంమీద రోజుకి ఒక్క రూపాయి కన్నా తక్కువన్న మాట.

అలాగే, మనిషి ఒక్కొకరికి రోజుకు అవసరమైన అవసరాల విషయం తీసుకుంటే 1972లో 420.4 గ్రాములు కాగా, 1975 నాటికి అది 373 గ్రాములకు పడిపోయింది. పప్పు దినుసులు 1956లో 70.4 గ్రాములు అలిస్తుండగా 1975లో 41.7 గ్రాములు మాత్రం అలిస్తున్నాయి.

వంట నూనెలు, వనస్పతి వంటదార, నూలు వస్త్రాలు కూడా వెనకటితో పోలిస్తే యీనాడు తక్కువగా అభ్యమవుతున్నాయి

అయినకూడా తోళ్ళ మిల్లులు, వంటదార మిల్లులు, ఎగుమతి వ్యాపారంచేసే జాట్ మిల్లులు సంక్షోభంలో చిక్కుకొని, ప్రభుత్వ సహాయం కోసం ఎదురు తెన్నులు చూస్తున్నాయి.

1975 అంతానికి ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలో నమోదు చేయించుకున్న నిరుద్యోగుల సంఖ్య 90 లక్షల మంది వారిలో సగం మంది మెట్రిక్యులేషనో, అంతకన్న ఉన్నత విద్యో పూర్తి చేసినవారు. దాన్ని బట్టి నిరుద్యోగుల సంఖ్య ఆరుకోట్లకు మించిపోయింది.

పదిమందిలో ఒకరు నిరుద్యోగి

వేరే మాటల్లో చెప్పాలంటే పదిమందిలో ఒకరు నిరుద్యోగి అన్నమాట, అంటే జీవనోపాధిలేని వారన్నమాట.

ధరలు పెరుగుతూనే వున్నాయి. 1974 సెప్టెంబరులో 327.7 కు చేరుతున్న టోకు ధరల సూచి 1976 మార్చి నాటికి 282.43 తగ్గినా, 1976 ఆగస్టు 21 నాటికి అది 310.6 కి చేరుకుంది.

అదే రోజున ఆహార పదార్థాల సూచి 342.9 వుంది తిండి గింజల సూచి 313.6, వంట నూనె నాటి 311.6, వంట దార 371. నూలు వస్త్రాలు 224.5 వుంది.

ఉక్కు ఉత్పత్తి 1965.66 తో పోలిస్తే 1975.76 లో 7 లక్షల టన్నులు మాత్రమే పెరిగింది అయితే ఉక్కుకు దేశంలో గిరాకీ లేక పోవడంతో, 20 లక్షల టన్నుల ఉక్కు ఎగుమతుల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.

1975-76 లో మనం 9 కోట్ల 80 లక్షల టన్నుల బొగ్గును తవ్వి తీశాం బొగ్గుకి పైతం దేశంలో డిమాండు లేకపోవడంతో ఎగుమతి మార్కెట్ల కోసం వెదుకులాడుతున్నాం.

దీన్నిబట్టి రెండు ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. మన దారి పరిశ్రమలలో తయారయ్యే వస్తువులను వినియోగించుకునే శక్తి కొన కొచ్చేసిందా ? మన అభివృద్ధి కార్యక్రమాలు ఎగుడు దిగుడుగా వున్నాయా ?

ఉక్కు మిగుళ్ళకి స్టాపింగులో లోపమే కారణం.

వాలుగు పంచవర్ష ప్రణాళికల తదుపరి

పారిశ్రామికీకరణకేమిటి, అభివృద్ధికేమిటి ప్రజలకు దైనందినవసర వస్తువులు సరఫరయిన ధరలకు ఎందుకని దొరకడం లేదు.

దీనికి కారణం. పాలకవర్గాలు అనుసరించే పెట్టుబడిదారీ విధానాభివృద్ధి పాలక వర్గాలు "సోషలిజం, సోషలిజం" అంటూ చింక పలుకులు పలుకుతున్నా దేశంలో వృద్ధి చెందుతున్నది పెట్టుబడిదారీ విధానమూ, దాన్ని అంటుకొని వుండే చెడుగులూను.

పెట్టుబడిదారీ వ్యవస్థలో జన సామాన్యం నోరు కొట్టి, గుత్త పెట్టుబడిదారులు ఇలు న్నారు. వాళ్ళు చిన్న పెట్టుబడిదార్లను కూడా పెదవడు. వాళ్ళని దోచుకుంటారు.

గుత్త సంస్థల ఎంక్వైరీ కమిషన్ జేసిన పరిశీలన మేరకు, ప్రైవేటు రంగ కంపెనీల (బ్యాంకులు మినహాగా) మొత్తం ఆస్తుల విలువ రు. 5,500 కోట్లని తేలింది. వాటిలో 46 శాతం కేవలం 25 గుత్త కుటుంబాలదే. దేశంలో రిజిస్టరు చెయ్యబడిన మొత్తం కంపెనీల సంఖ్య 32,210 కాగా, ఈ 75 గుత్త కుటుంబాలకు చెందిన కంపెనీల సంఖ్య 1587 మాత్రమే అన్న విషయం చూస్తే ఎంత అసమానత వుందో తెలవడుతుంది.

గుత్త సంస్థల కమిషను ఏర్పడ్డ తర్వాత కూడా గుత్త సంస్థలు విశాదంగానే బలుస్తూ వున్నాయి. వాటి ఆస్తుల రు. 565.36 కోట్ల నుండి 1973 నాటికి రు. 608.66 కోట్లకు పెరిగింది. ఆదేడాదిలో విర్లాల ఆస్తులు రు. 458.84 కోట్ల నుండి రు. 601.76 కోట్లకు పెరిగింది.

ఇవి సరైన అంకెలు కావు 1971 లో ఒక ప్రసిద్ధ ఆర్థికవేత్త చేత వాటాల విలువ ఆస్తులు రు. 696.45 కోట్లుగాను, విర్లాల ఆస్తులు రు. 681.37 కోట్లుగాను అంకెలు వెయ్యబడ్డాయి.

దీనికి దాదాపు మనదేశంలో విదేశీ పెట్టుబడులు కూడా పెరుగుతున్నాయి. 1948 లో రు. 256 కోట్లున్న విదేశీ ఆస్తులు 1970 నాటికి రు. 2,585.2 కోట్లకు పెరిగాయి. భారతదేశంలో యీనాడు విదేశీ కంపెనీలకు 538 బ్రాంచీలు, 202 ఉప కంపెనీలూ పని చేస్తున్నాయి. సిగరెట్లు, సబ్బులు వంటి వస్తువులపై యివి విపరీతమైన లాభాలు వింధాడుతున్నాయి. ఏ స్థాయి లాభాలన్నదీ, ఐబీఎం, కోకాకోలా ఇంటర్నేషనల్ ఇంజనీరింగ్ (గుత్త) కంపెనీకి ఉపాంగమైన ఇండియన్ టుబాకో కంపెనీకి 1976 మార్చి 31 చివరికి 3 కోట్ల 81 లక్షల రూపాయల లాభం వచ్చింది,

ప్రభుత్వ ద్రవ్యమూ ప్రైవేటు రంగమూ

1972-76 లో విదేశీ కంపెనీలు కొంగొట్టుకు పోయిన మొత్తం లాభాలు రు. 39 కోట్ల 11 లక్షలు. కాముచేసే జాతీయ వ్యక్తి రేటుకైనా యితర దిగుమతుల పరుకు కోడు. ఈ బహుళజాతి కంపెనీలు యీ విధంగా మనదేశ వనరులనుమతరలించుకుపోతున్నాయి.

గుత్త సంస్థలు యిలా పెరగ గలుగుతున్నాయంటే, దానికి తోడ్పడుతున్నది బ్యాంకులూ తదితర ప్రభుత్వ రంగ సంస్థలే వాటికని యిస్తున్న ద్రవ్య సహాయమే కారణం.

1973 జూన్‌లో బ్యాంకులివ్వని మొత్తం రుణాలు రు. 6,393.5 కోట్లుకాగా, దాంట్లో 84.3 శాతం (రు. 5,476.7) కోట్లు ప్రైవేటు రంగానికి ముట్టింది.

జాతీయం చెయ్యబడిన 14 బ్యాంకులు 1974 డిసెంబరు 28న, 75 గుత్త కుటుంబాలకిచ్చిన అడ్వాన్సులు రు. 582.32 కోట్లు. 1973 డిసెంబరు 31న, స్టేట్ బ్యాంకు వాటికిచ్చిన అడ్వాన్సులు మరో రు. 304.97 కోట్లు.

బడు ప్రభుత్వరంగ ద్రవ్య సంస్థలు 253 కంపెనీలకు రు. 397.42 కోట్లు రుణంగా యిచ్చాయి. ఈ రుణం ప్రతిఒక్క సందర్భంలోనూ కూడా ఒక కోటి రూపాయలకు మించి వుంది.

వీటికి తోడు, ప్రభుత్వరంగ ద్రవ్య సంస్థలు తక్కిటి వాటాలు తీసుకోవడం ద్వారా కూడా ప్రైవేటురంగానికి తోడ్పాటు నిస్తున్నాయి.

ఆలాగే జాతీయం చెయ్యబడిన బ్యాంకులు పైకం అయిదు పెద్ద ప్రైవేటు కంపెనీలలో పెద్ద మొత్తంలో తక్కిటివాటాలు తీసుకున్నాయి.

టిస్కో (టాటా బిరన్ అండ్ స్టీల్ కంపెనీ)లో 39 శాతం తక్కిటి వాటాలు ప్రభుత్వ సంస్థల కున్నాయి. ఈ టిస్కోలో టాటాల యాజమాన్యం 7 శాతం మాత్రమే

కాగా విదేశీ ప్రైవేటు రంగంలో అధికాంశం ప్రైవేటే కానేకాదు. కేవలం ప్రభుత్వ ధనంమీద ఆధారపడే అని పెడగాలు అయితేనేం వీటిపైన పెత్తనం, అదుపూ మాత్రం పైవేటు వ్యక్తుల సంస్థల చేతుల్లో వుంటాయి. అని కూడా కొద్ది గుత్త సంస్థల చేతుల్లో కేంద్రీకరించబడ్డాయి.

ఈ సంస్థలు తమ ఆపారలాభాపేక్ష కారణంగా ఉత్పత్తిని విరోధించి, కృత్రిమ కొరతను సృష్టించి, ధరలను పెంచేయడాన్ని మనమంతా చూస్తూనే వున్నాం. సంతదారు, వంట నూనెలు, నూలువస్త్రాల విషయంలో యీ విషయం గుణావవుతూనే వుంది.

గుత్త సంస్థలు, వంటన్న వర్గాలకు

[మిగతా 5 వ పేజీలో]

భారతదేశ ఆర్థికాభివృద్ధికి పూర్వావసరాలు

[ప్రతి అయిదుమంది భారతీయులలోనూ ఒకడు గర్భదరిద్రుడు. భారతదేశ జనాభా దాదాపు సంగమంది పేదతనం స్థాయికన్నా హీన దశలోవున్నారు.

గ్రామీణ భారతంలో 18 కోట్ల 80 లక్షలమంది ప్రజలు, తమ రోజువారీ అవసరాలకు కేవలం 90 పైసలు మాత్రమే వెచ్చించగలుగుతున్నారు. పట్టణ ప్రాంతాలలో సైతం పరిస్థితులు యిందు కెక్కువ భిన్నంగా లేవు. వాళ్ళు తమ దినవారి అవసరాలు తీర్చుకోవడానికి కేవలం రు. 1.43 లు మాత్రమే ఖర్చుపెట్ట గలుగుతున్నారు]

శ్రీ పాలీ వి. పారకల్

ప్లానింగుపేర తలమాణిక అవుతున్న పెట్టుబడిదారీ ప్రణాళికా రచనపైతం సంక్షోభంలో చిక్కుకుంది. (సోషలిస్టు వ్యవస్థలోమాత్రమే విజయమైన ప్లానింగు సాధ్యమన్న విషయం వేరే చెప్పనక్కరలేదు.)

మూడవ ప్రణాళిక తర్వాత దాదాపుగా ఒకరకమైన ఆటవిడుపు ఏర్పడింది. తర్వాత నాలుగవ ప్రణాళిక అంటూ తయారైనది ప్రణాళికకి ఒక ఛాయ మాత్రమే. అసలుదో ప్రణాళికలో మూడేళ్ళు గడిచిపోయాయి. అయినా యిప్పటికింకా దానికి ముక్కు ముఖమూ ఏర్పడలేదు. (సెప్టెంబరు 24,25 తేదీల్లో జరగబోయే జాతీయాభివృద్ధికార్యవర్గ సమావేశంలో దానికేదో తుదిరూపం దిద్ద బడుతుందని చెప్పుకుంటున్నారు.)

సరిగా యీ దుస్థితి చూసిన మీదటనే ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ కేంద్ర మంత్రి అయిన శ్రీ వి. కె. ఆర్. వి. రావు, జవహర్‌లాల్‌నెహ్రూ మరణానంతరం ప్లానింగ్ వుండాల్సిన ఎద్దతిలో లేదని మొత్తుకున్నారు.

దేశంలో యీ పర్యవ్యాప్తిత సంక్షోభానికి కారణ మేమిటి? ఎమర్జెన్సీ జూలాంగా ఆర్థిక వ్యవస్థ పని పడిందంటున్నారు కదా, తిండి గింజల ఉత్పత్తి ముందెన్నడూ లేని 11 కోట్ల 80 లక్షల టన్నుల స్థాయికి చేరుకున్నా వాటి ధరేమి లెందుకుగాను పెరిగిపోతున్నాయి? ఎమర్జెన్సీ క్రింటకూడా ప్రజలకు దైనందినవసర వస్తువుల సరఫరయిన ధరలకు ఎందుకని దొరకడం లేదు.

దీనికి కారణం. పాలకవర్గాలు అనుసరించే పెట్టుబడిదారీ విధానాభివృద్ధి పాలక వర్గాలు "సోషలిజం, సోషలిజం" అంటూ చింక పలుకులు పలుకుతున్నా దేశంలో వృద్ధి చెందుతున్నది పెట్టుబడిదారీ విధానమూ, దాన్ని అంటుకొని వుండే చెడుగులూను.

పెట్టుబడిదారీ వ్యవస్థలో జన సామాన్యం నోరు కొట్టి, గుత్త పెట్టుబడిదారులు ఇలున్నారు. వాళ్ళు చిన్న పెట్టుబడిదార్లను కూడా పెదవడు. వాళ్ళని దోచుకుంటారు.

గుత్త సంస్థల ఎంక్వైరీ కమిషన్ జేసిన పరిశీలన మేరకు, ప్రైవేటు రంగ కంపెనీల (బ్యాంకులు మినహాగా) మొత్తం ఆస్తుల విలువ రు. 5,500 కోట్లని తేలింది. వాటిలో 46 శాతం కేవలం 25 గుత్త కుటుంబాలదే. దేశంలో రిజిస్టరు చెయ్యబడిన మొత్తం కంపెనీల సంఖ్య 32,210 కాగా, ఈ 75 గుత్త కుటుంబాలకు చెందిన కంపెనీల సంఖ్య 1587 మాత్రమే అన్న విషయం చూస్తే ఎంత అసమానత వుందో తెలవడుతుంది.

గుత్త సంస్థల కమిషను ఏర్పడ్డ తర్వాత కూడా గుత్త సంస్థలు విశాదంగానే బలుస్తూ వున్నాయి. వాటి ఆస్తుల రు. 565.36 కోట్ల నుండి 1973 నాటికి రు. 608.66 కోట్లకు పెరిగింది. ఆదేడాదిలో విర్లాల ఆస్తులు రు. 458.84 కోట్ల నుండి రు. 601.76 కోట్లకు పెరిగింది.

ఇవి సరైన అంకెలు కావు 1971 లో ఒక ప్రసిద్ధ ఆర్థికవేత్త చేత వాటాల విలువ ఆస్తులు రు. 696.45 కోట్లుగాను, విర్లాల ఆస్తులు రు. 681.37 కోట్లుగాను అంకెలు వెయ్యబడ్డాయి.

దీనికి దాదాపు మనదేశంలో విదేశీ పెట్టుబడులు కూడా పెరుగుతున్నాయి. 1948 లో రు. 256 కోట్లున్న విదేశీ ఆస్తులు 1970 నాటికి రు. 2,585.2 కోట్లకు పెరిగాయి. భారతదేశంలో యీనాడు విదేశీ కంపెనీలకు 538 బ్రాంచీలు, 202 ఉప కంపెనీలూ పని చేస్తున్నాయి. సిగరెట్లు, సబ్బులు వంటి వస్తువులపై యివి విపరీతమైన లాభాలు

పటిష్టమైన ప్రజా సంఘాల నిర్మాణం, సంఘటిత ఉద్యమాలు తక్షణావశ్యకత

మంగళగిరి నియోజకవర్గంలో పర్యటిస్తూ వలుసభలలో శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ఉద్ఘాటన

[విశాలాంధ్ర విలేకరి]

మంగళగిరి, అక్టోబరు 5

మూడవస్కరణల ప్రక్రమ అమలు నాడు, బంజర్ల పంపిణీనాడు, గృహవసతి కల్పనగాడు, పేదప్రజలందరూ సంఘటితమైన ప్రజాసంఘాల పటిష్టమైన నిర్మాణంద్వారా చైతన్యవంతంగా ఉద్యమించినప్పుడే సాధ్యమవుతుందని మంగళగిరి నియోజకవర్గం లోని వివిధ గ్రామాలలో జరిగిన సభల్లో జనవనరు ప్రతివక్తలయినట్లు, రాష్ట్ర కమ్యూనిస్టునాయకులు, శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ పేద ప్రజానీకానికి పిలుపునిచ్చారు.

ఆయన యీనెల 3 వ తేదీ ఉదయం నుండి తాడేపల్లి, తుంబనపల్లి, పాతూరు, గుండిమెడ, పెదవడ్లపూడి గ్రామాలలో స్వయంగా పర్యటించి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, కమ్యూనిస్టుపార్టీ జాతీయ సభలకు పైటా పేద ప్రజలపక్షాన, కార్మికవర్గంపక్షాన నిలిచి వారి ప్రయోజనాల రక్షణను పోరాడుతుందని, అలాంటి పోరాటంలో అత్యుదయ కాముక శక్తులు, వ్యక్తులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ శ్రీకృష్ణ వెంట తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య, జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ యార్లగడ్డ సుబ్బారావు, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ అకుల శివరామకృష్ణయ్య, మంగళగిరి పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చిమ్మన నాగభూషణం, కొండకోడి వర్సంచి శ్రీ గోరా సాంబయ్య వున్నారు.

తాడేపల్లిలో సభ

తాడేపల్లి గ్రామంలో జరిగిన బహిరంగ సమావేశానికి గ్రామ పార్టీ కార్యదర్శి శ్రీ బండి రామిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ కళ్ళం బాపిరెడ్డి సరిదయం చేశారు.

సభలో శ్రీ శ్రీకృష్ణ ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

ఇరవైఅంశాల ఆర్థిక కార్యక్రమాన్ని కమ్యూనిస్టుపార్టీ హృదయపూర్వకంగా అంగీకరిస్తోంది ఈ కార్యక్రమం సర్వరోగ నివారిణి కాకపోయినా పేదప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు కొంతవరకు పరిష్కారం అవుతాయనే నమ్మకంతోనే ఈ కార్యక్రమం పటిష్టంగా అమలు జరపాలని కోరాం.

కానీ ఈ కార్యక్రమం అమలు పార్శ్వక అభివృద్ధి విరోధక శక్తుల వత్తిడికి లొంగిపోయి ఉద్యోగుల, అంతరగుండుల చేతిలో వున్నందువల్ల ప్రజలు ఆశించిన మేరకు ఈ కార్యక్రమంమంచి పొందలేక పోతున్నారు. గత ఏప్రిల్ నెలనుంచి నాటికి రెండు రూపాయల వంతున ధరలు పెరుగుతున్నాయి.

కమ్యూనిస్టుపార్టీ యిటీవల నిర్వహించిన పాదయాత్రా కార్యక్రమం నుండి ఈ ఆర్థిక కార్యక్రమం గ్రామ స్థాయి నుంచి ప్రజా కమిటీల ద్వారా అమలు జరిపి సమర్థవంతంగా అమలుజరుగుతుందని రుజువైంది. 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో విశ్వాసం వున్న పార్టీలు, వ్యక్తులు ఈ కార్యక్రమం అమలుకు కలిసి రావాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నది.

మూడవస్కరణల ప్రక్రమ అమలుకు బంజరు భూముల ప్రక్రమ పంపిణీకి, పేదలు గృహవసతి కల్పించుకొనుటకు సంఘటితంగా గ్రామాల్లో ప్రజాసంఘాలు నిర్మించుకొని వాటిద్వారా చైతన్యవంతంగా అందోళన జరిపి సాధించుకోవాలి

అంకితభావం వున్న సమస్యగాని, ఇండ్ల సమస్యగాని అందరు బర్కంగా వ్యవసాయ కార్మిక సంఘం ద్వారా పోరాడినప్పుడే సమిష్టి ప్రయోజనం సమస్యల పరిష్కారం సాధ్యమవుతుంది అని శ్రీ శ్రీకృష్ణ అన్నారు.

వక్తలు శ్రీయుతులు నాగళ్ళ రామకృష్ణయ్య, యార్లగడ్డ సుబ్బారావు, అకుల శివరామకృష్ణయ్యలు ప్రజాసంఘాలు పటిష్టంగా నిర్మించుకోవలసిన అవసరం గురించి మాట్లాడారు.

కుంచనపల్లి

కుంచనపల్లి గ్రామ కమ్యూనిస్టులకు అప్పసుబ్బారావు ప్రారంభించి ఇండా ఎగురవేశారు. ఈ వందనంగా గ్రామంలో అడుగడుగునా తోరణాలు అలంకరించారు.

పాతూరులో ఊరేగింపు, బహిరంగ సభ

కుంచనపల్లి నుంచి బయలుదేరి పాతూరు వెళ్ళేవరకి పాతూరు గ్రామ పేదలు, వ్యవసాయ కార్మికులు ఊరేగింపుకు ఎదురొచ్చి బ్రహ్మరథంతో అపూర్వమైన స్వాగతం యిచ్చారు.

ముఖ్యవీధులు ఎర్రతోరణాలతో అలంకరించారు.

గ్రామంలో ఊరేగింపు అనంతరం హరిజనవాడలో శ్రీ శ్రీకృష్ణ ఎర్రజెండా ఎగురవేశారు.

అనంతరం తక్కిటర్ద జరిగిన బహిరంగ సభకు శ్రీ పంతుకు రామ అధ్యక్షత వహించారు. సభలో శ్రీ శ్రీకృష్ణ ప్రసంగించారు.

శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య, శ్రీ అకుల శివరామకృష్ణయ్య కూడా ప్రసంగించారు.

గుండిమెడ

గుండిమెడలో జరిగిన బహిరంగసభకు శ్రీ పిడికేటి వెంకటేశ్వరు అధ్యక్షతవహించారు. శ్రీ శ్రీకృష్ణ సభలో ప్రస్తుత దేశ పరిస్థితులు కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం 20 సూత్రాల కార్యక్రమాన్ని బలమత్కంతో అమలు జరిపించుకొనవలసిన అవసరం గురించి వివరించారు.

గుండిమెడలో జ్యాంకు జాయింట్‌కాంతో ఎదురొచ్చి స్వాగతంతో ఊరేగింపు జరిపారు.

రహదారి సౌకర్యాలు కూడా లేని గ్రామాలు

పాతూరు గుండిమెడ, తుంబనపల్లి గ్రామాల ప్రజలు తాము పడుతున్న ఇబ్బందులు గురించి శ్రీకృష్ణకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ తర్వాత రెండవ పెద్ద పట్టణమయిన విజయవాడకు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో కృష్ణా జిల్లాలో వున్న ఈ గ్రామాలు రహదారి సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందులు తెలియచేశారు. కూరగాయలు అధికంగా పండించే పై గ్రామాల ప్రజలు కూరగాయలు, మార్కెట్లకు తీసుకెళ్ళటానికి పడే అవస్థ వర్ణనాతీతమని గర్నిపిస్తీలు, రోగులు అస్పత్రికి వెళ్ళటానికి ఈ కాలంలో కూడా ఈ గ్రామాలకు డోలీలు తప్ప మరొక మార్గం లేక అవస్థపడుతున్నామని రోడ్డు బాగుచేయించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

వక్తలో తాటాకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య స్థానిక సమస్యలు 20 అంశాల కార్యక్రమంగురించి మాట్లాడారు.

అత్కూరులో 300 వ్యవసాయ కార్మిక సభ్యత్వం

మంగళగిరి, అక్టోబరు 4

మంగళగిరి పట్టణాలకు అత్కూరులో 300 మందిని వ్యవసాయ కార్మికసంఘంలో సభ్యులుగా చేర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాలూకా వ్యవసాయకార్మిక సంఘం కార్యదర్శి శ్రీ అకుల శివరామకృష్ణయ్య, గ్రామ పంచాయతి ఉపసర్పంచ్ శ్రీ తాటా ఆదాము పాల్గొన్నారు.

పవులూరులో 200 వ్యవసాయ కార్మిక సభ్యత్వం చేర్చించారు. ఈ కార్యక్రమంలో అకుల శివరామకృష్ణయ్య, శ్రీ రుద్రునూర్య నారాయణ పాల్గొన్నారు.

దివ్విలి గ్రామంలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

కాకినాడ అక్టోబరు 5

ఇక్కడికి 26 కిలోమీటర్ల దూరంలో గల దివ్విలి గ్రామంవద్ద పెద్దాపురంలైన్స్ క్లబ్‌వారు నేత్రాలు చేసిన ఉచితనేత్రచికిత్సా శిబిరానికి జిల్లా కలెక్టరు శ్రీ యు. వి. రామచంద్రరావు గత నెల 21 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

క్లబ్ అధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ పి. సూర్యనారాయణమూర్తి శిబిరాన్ని గురించి వివరించారు.

దివ్విలి గ్రామ సర్పంచ్ శిబిరానికి వేయి రూపాయల విరాళం ఇచ్చారు. సమీప గ్రామాల సర్పంచ్‌లు ముగ్గురు మరో మూడు వందల రూపాయల విరాళం యిచ్చారు.

శ్రీ రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

వనమహోత్సవం

కాకినాడ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఎన్. సి. సి. యూనిట్ నిర్వహించిన ముక్కలు నాటే కార్యక్రమానికి జిల్లా కలెక్టరు శ్రీ రామచంద్రరావు ఈ నెల 26 ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ఆర్ శర్మ ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించారు. ప్రోగ్రామ్ ఆఫీసరు శ్రీ వి. రామకృష్ణారావు వివేచనం శరదివారు.

చీఫ్ ఇంజనీర్ శ్రీ మధుకర్ ప్రసంగించారు.

లేఖలు

నష్టదాయకమైన దోమల నిర్మూలనకు అత్యవసర పథకం ఆలోచిస్తారా ?

మహాశయా !

పల్లెప్రాంతాల్లో వున్న రైతులకు, పశుసంపదలకు దోమలవలన కలుగుతున్న బాధలు, నష్టాలు ఉపేక్షింత దగినవి క

'మొనగాడు' శోభనతో జయసుధ

చిత్రసమీక్ష

మొనగాడు

యౌవనకలల వేస్తున్న వయసు పొంగు కొస్తున్న సొగసుతో పోటీపడే రొమాంటిక్ సన్నివేశాల మధ్య క్రైం, పెంటి మెంటు కలగలిసి ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా అందంగా తీసిన రంగుల చిత్రం విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ మొనగాడు.

క్రైం పాలు బాగా తగ్గించి, రొమాన్సును, సెంటిమెంటును బాగా పోదించి కొంచెం కొత్తదనంతో అందమైన కథా నాయికల మధ్య అందాల హీరో ద్విపాత్రాభినయాన్ని బాగా చూపించారీ చిత్రంలో.

ఎంగ్కాన్నో ఒక తల్లికి ఇద్దరు కవల పిల్లలు. అందులో ఒకరిని (రవి) దొంగల ముఠా ఎత్తుకుపోయింది. చేయని నేరానికి తండ్రి జైలుకెళ్ళాడు. రెండోవారు రాజా అమ్మదగ్గర అమాయకంగా పెరిగాడు. చెల్లెలి ఆదరణ, మరదలుపిల్ల కొంటెతనం అన్నీ ఆస్వాదిస్తూ తన తెలివిని

అందుకా చెల్లెలి పెళ్ళికి కట్నంకోసం పట్నం వెళ్ళాడు. మధ్యలోనే ఓ మంజులాంటి మగువ కేరింత పెట్టింది. అక్కడే పోలీసుల జాబితాలో చిక్కకుండా వున్న గజదొంగ రవి వల్లెటూరి బిడ్డలాగా వున్న రాజేనమకుంది. అంతలోనే అతనిని మీద వలపు పుట్టింది. ఆ అమ్మాయి ఎవరోకాదు రవి కోసం కాపువేసిన పోలీసు ఆఫీసర్ కూతురే. ఇకపోతే రవి హోటలు కావలసిన ఒక వంకన్ లో రాజా దిక్కాడు. అతి రవికి అవకాశం యిచ్చింది. తాను వజ్రాల కిరీటం కొట్టేయ్యటానికి పోలీసుల కళ్ళ గప్పటానికి రాజాను వాడాడు. తన స్థానంలో నిలిపాడు. పథకమైతే పారింది అక్కడ దేశతమలాపుకిడుగుతుందిగదా. రాజు రవీ, రవి రాజు అయ్యాడు. రవి రాజుగా తల్లిని, చెల్లెలి లాలించడంతో పాటు మోజులో ఎదురు చూస్తున్న మల్లి లాంటి మరదలు పిల్లకు బోగ్గాడయ్యాడు. గుండెలో వలపు పుట్టించిన రవిగా రాజా పోలీసమ్మాయితో మొనగాడయ్యాడు.

చిత్ర సమీక్ష

ఉల్ఝన్

ఓ అందమైన అమ్మాయి ఓ పోలీస ఆఫీసరుకు భార్య అయింది. ఒకరిమీద ఒకరికి విడవరాని ప్రేమ.

మామగారు నిగ్గునడేలా ప్రణయ కలహాలు. ఇంతవరకు విశేషమేమీలేదు ఒక యువకుని హత్య చేసిందని ముద్దుల భార్యయని ఆ పోలీసు ఆఫీసరుకు అనుమానం. తీరామాస్తే అది నిజమయింది. ఏంచేయాలి. అంతకుముందు నిలిచివేసిన దర్యాప్తును తిరిగి ప్రారంభించాలా వద్దా? తటపటాయింపు. ఎట్టకేలకు భార్యచేతికి సంకెళ్ళు చేయించాడు. అయితే నా కోడలు మహాసుందరి. యిలాంటి ఘోరమైన పనులు చేయలేదన్నారు పోలీసు ఆఫీసరు తండ్రిగారు. ఇంకేముంది కావలసిన సంతకతో మరి ముగింపుకు చిత్రం చూడవలసింది.

పోలీసు ఆఫీసరుగా సంజయకుమార్, ఆతని తండ్రిగా అశోక్‌కుమార్ నటించిన యీ డిటెక్టివ్ చిత్రంలో కావలసినంత డ్రామా. ఆ హేమాహేమీలమధ్య సులక్షణా పండిట్ నటన ఎగిరిపోయిఅందాల బొమ్మగా నిలిచిపోయింది. అదనా యాసాని, వరీదా జలాల్, అస్సానీలుకూడ యీ చిత్రంలో వున్నారు.

కల్యాణ్‌జీ ఆనంద్‌జీ సంగీతంగల యీ రంగుల చిత్రాన్ని అన్నపూర్ణ ఫిలింస్ విడుదల చేసింది.

—యస్

కృష్ణంరాజు, వాణిశ్రీలకు సుప్రభాతం

చిత్ర సమీక్ష

సంపూర్ణశివపురాణం

కొత్త కొత్త రూపాల్లో, రూపకల్పనల్లో తీసిందేతీస్తూ పురాణ కథా చిత్రాలు దాటి వచ్చాయి. కానీ బాలమందికి సరిగా తెలియని, ఆశ్చర్యం కలిగించే (పురాణమంటేనే అంత)అంశాలున్న శివపురాణ గాథమరంగు అలరారేవిధంగా విన్నించినలక్ష్మీప్రకాశ్ ప్రొడక్షన్స్‌వారి తెలుగు చిత్రం "సంపూర్ణ శివ పురాణం."

బ్రహ్మ, విష్ణు యుద్ధం చేయడం. శివ లింగం పుట్టడం. శివుని పెళ్ళి, దక్షయజ్ఞం, వీరభద్రుని విజయం రతీమన్మథుల శృంగార సాహచర్యం, తర్వాత మళ్ళీ శివపార్వతుల వివాహం. కుమారస్వామి పుట్టడం, తారకాసురుణ్ణి తరమడం, అసైన దుర్గ తొమ్మిది అవతారాలెత్తడం, అమెను కాంతిపం జేయటానికి శివుడు అవస్థలు పడడం అబ్బో అన్ని అద్భుత ఘటనల్ని చేసే మాయాజాలమేమిటా సంపదనలే!

మొత్తంమీద శివుని వైనక కూడా విజయాలు పుట్టడం, సంపూర్ణం తత్కంగం ఎంతవుందో క్రమ్మోందిగా 'భక్తబిల్వ' నడమానందంగా దర్శించడానికి ఈ చిత్రం శ్రీ అశ్వం సోమేశ్వరరావు సమర్పించారు.

దాహం బలప్రదర్శనలకు లోటు లేకుండా, శృంగార శోభ విలాస విన్యాసాలకు కొదవ లేకుండా ధారాపాతంగా జయశ్రీ, సేద్కారీ, పద్మశ్రీ, గాయకుడు తదితర నటీ కాదాణమేమిటి యీ చిత్రాలకి వరిదీయడం

సత్యం సంగీతం కూర్చగా, తంద్ర కాంత్ దర్శకత్వంలో శ్రీమతి వారణాసి కథనం నిర్మించిన యీ చిత్రాన్ని ఆంధ్రలో కుమార్ ఫిలిమ్స్‌వారు చిత్ర భారతి ద్వారా విడుదల చేశారు.

— వీరా

అనంతపురం, ప్రకాశం జిల్లాలలో వర్షాభావంవల్ల మాడిపోతున్న పంటలు

విజయవాడ, అక్టోబరు 6

గత నెల రోజులుగా వర్షాలులేని కారణంగా అనంతపురం జిల్లా అంతటా, ప్రకాశం జిల్లా గిద్దలూరు, దరిశి తాలూకాలలో పంటలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఏర్పడటంతో రైతులు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. వర్షాభావానికి తోడు ఎండలు మండిపోతుండటం వల్ల పరిస్థితి తీవ్రరూపం ధరించింది.

అనంతపురంజిల్లా

ఈ సంవత్సరం అనావృష్టి వలన అనంతపురం జిల్లాలో పంటలన్నిటికి అపారనష్టం సంభవించి తూర్పన్నంది రైతులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

వర్షాలు ఆలస్యంగా వచ్చిన ఫలితంగా జిల్లాలో ఎర్రదేశ ప్రాంతంలో పత్తి, ముంగారి జొన్న, వ్రత్తి విత్తనం పెట్టలేదు. ఆగస్టు నెలలో వర్షం వచ్చింది. ఈ వర్షానికి పైర్లు పెట్టినారు. ఆ తర్వాత ఆగస్టునెల ఆఖరున అక్కడక్కడ వర్షం కొద్దిగా పడినప్పటికీ పైర్లు తట్టుకోవటానికి ఎక్కువగా తోడ్పడలేదు.

కొర్ర పంట ఈ రేగడి ప్రాంతాల్లో పొట్ట తరుణంలో వున్నది. వర్షం రానందున గర్భం కరిగిపోతున్నది. గడి ఎండిపోతున్నది. ఇంక వారంరోజుల్లో వర్షం రాకపోతే చేతికి దొరకని పరిస్థితిలో వున్నది.

జిల్లాలో వేరుశనగ ప్రధానమైన పంట. మొత్తం జిల్లాలోని భూమిలో 1/3 వంతు భూమిలో ఈ పంటను రైతులు వండిస్తారు. ఈ సంవత్సరం రైతులు 40 కే.జి.ల వేరుశనగ కాయలను రు. 100 ల నుండి రు. 120 ల వరకు అప్పులపై కొనుగోలు చేసి, నూటికి రు. 2 ల నుండి రు. 5 ల వరకు వడ్డీతో ప్రామిసరీనోట్లు వ్రాసి యిచ్చి తెచ్చుకొని విత్తనం వేశారు.

మరికొంత అప్పులుచేసి ఎరువులుతెచ్చి వేశారు. అయితే వర్షం లేకపోవటంతో పెట్టిన అప్పులు కూడా తామే మోసవలసి రైతులు అందోళనను చెందుతున్నారు. దీనికితోడు పంటకు పురుగు అశుముడితెగులు, వట్టిరి. మందులో కొనిపోవ్వే స్థోమతులేక రైతులు ఏమిచేయలేని నిస్సహాయస్థితిలో వున్నారు ఇప్పుడు వర్షం వచ్చినా నాలుగాణాల పంట మాత్రమే నండగలదు

వర్షాలు రానందువల్ల పుట్టిన రైతులు చేయవలసిన పనులు ఇంతవరకు చేయలేదు. లేక అగ్గి తెగులువచ్చి ఎండిపోవుచున్నది. ఎర్ర పంటలో పొగాకు నాట్లు పూర్తిగా వేయలేదు నల్లరేగడి భూముల్లో పొగాకు నాట్లు వేయాలయితే వర్షాలు రైతులు వర్షము కొరకు ఎదురుచూచుచున్నారు

చెరువుక్రింద పనివాళ్లు వేసినారు కాని కొన్ని చెరువుల నీరు అప్పుడే ఎండి పోయినవి. ఇంకా వారిరోజులలో వర్షంకురియకపోతే కంటం చెరువు క్రింద తప్ప మిగతా చెరువుల క్రింద పరిసంటకూడ పాడయిపోతుంది.

ఆరిపోవంటలు పోయినందున రబీ పంట వేయటకు వర్షాలు అవసరమైనవి,

వ్యవసాయ కూలీలకు, కూలి దొరకక ధాన్య బాధలకు గురియగుచున్నారు

వారము, పదిరోజులలో వర్షములుపడనిచో కడవు వస్తేరులు ఎర్రడగలవని రైతులు భయాందోళనతో వున్నారు.

దరిశి తాలూకాలో

ప్రకాశంజిల్లా దరిశి తాలూకాలో గతనెల నుండి వర్షాలు లేనందున పైర్లు పూర్తిగా ఎండిపోవుచున్నవి. పంటకు వచ్చిన కొర్ర, పత్తి పైర్లు పూర్తిగా పోయినవి జొన్న మరుమా మాడిపోవుచున్నది పూటకు వచ్చిన వేరుశనగ పూర్తిగా దెబ్బతిన్నది. వాణిజ్య పంట పైర్లన్నీకూడ యెండిపోవుచున్నవి. చెరువులో నీరు యెండిపోయినది. ఈ ప్రాంతంలో నెల క్రితమే వేయవలసిన వర్షియా పొగనాట్లు వర్షాలులేక యింత వరకు వేయలేదు.

అందువేత ప్రభుత్వము పెంటనే గ్రామాధికారులను పంట అంతనాలు వ్రాయమంగా ఫ్రాసేటట్లు తగు సూచన లివ్వాలని కమ్యునిస్టు రెమిషన్ వగైరా యిచ్చుటకు తగు తర్వ తీసుకోవాలని దరిశి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి యం. శరభారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

కె. సి. కెనాల్ ఆయకట్టు క్రింద పంటల దుస్థితి

కర్నూలు జిల్లాలోని కె. సి. కెనాల్ ఆయకట్టు క్రిందనున్న పంటలకు నీటి సరఫరా సరిగా లేనందున దెబ్బతినే పరిస్థితి వచ్చిందని రాష్ట్ర కాపునాడు చైర్మన్ శ్రీ పిలర్తి వెంకటసుబ్బయ్య విన్న కర్నూలులో తెలిపారు.

కె. సి. కెనాల్ నీరు ఉండినప్పటికి దాని కంటె చాలా తక్కువగా వుంది. పైగా

22వ వన్య ప్రాణి సప్తాహాన్ని గవర్నర్ శ్రీ అర్. డి భండారీ అక్టోబరు 4న హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్కులో ప్రారంభించారు. అటవీ శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ (మధ్య) అధ్యక్షత వహించారు.

ఉర్దూకుతగుప్రాధాన్యతకల్పించాలి

ప. గో. జిల్లా ముస్లిం మైనారిటీ మహాసభ విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

భీమవరం, అక్టోబరు 6

పాఠశాలలలో ఉర్దూ భాషను ప్రవేశపెట్టాలని, ముస్లిం మైనారిటీ వర్గాన్ని వెనుకబడిన తరగతిగా గుర్తించి, ఉద్యోగాల విషయంలోను, అసెంబ్లీ సీట్లలోను కొంత శాతం ముస్లింలకు కేటాయించాలని ఈ నెల 3 వ తేదీన భీమవరంలో జరిగిన పశ్చిమ గోదావరిజిల్లా ముస్లిం మైనారిటీ మహాసభ కోరింది.

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ శ్రీ ముక్తిరీ షా అధ్యక్షత వహించారు.

మహాసభకు 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

మహేంద్ర ప్రసంగం

దేశంలో సంపూర్ణ విప్లవాలతోను, వేర్పాటువాద ఉద్యమాలతోను మతోన్మాదులు అల్లకల్లోలం సృష్టించి, దేశానికి ప్రమాదాన్ని తీసుకరావాలన్న ప్రయత్నాలను గుర్తు ఆంధ్రప్రదేశ్ ముస్లిం మైనారిటీ బ్యూరో కార్యదర్శి శాసనమండలి సభ్యులు శ్రీ కె. ఎల్. మహేంద్ర వివరించారు. వెనుకబడిన తరగతుల వారికి ఉన్న హక్కుల్లో ఒకటి ముస్లింలకు కల్పించాలని ఆయన కోరారు.

భారతదేశంలోను, విదేశాలలో అభివృద్ధి నిరోధకులు, మతోన్మాదులు సి. ఐ. ఏ. ఏజెంట్లతో కలిసి పన్నిన కుట్రలనుగుర్తించి రాష్ట్ర ముస్లిం మైనారిటీ బ్యూరో సభ్యులు శ్రీ సలామ్ షాహిది తెలిపారు.

సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీఅట్టం శ్రీరామమూర్తి ప్రసంగిస్తూ, నిరంతర పోరాటం జరిపి స్వాతంత్ర్యాన్ని సంపాదించిన మహాత్మాగాంధీని పొట్టన పెట్టుకున్నదిమతోన్మాదులే, కనుక మతోన్మాదాన్ని రూపుమాపాలన్నారు.

ముస్లిం మైనారిటీలకు సౌకర్యాలను కల్పించడంలో రాజ్యాంగం అడ్డుగాదని, కనుక వారికి తగు సౌకర్యాలు కల్పించాలని నల్గొండజిల్లా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ అత్తలూరి నర్సేశ్వరరావు చెప్పారు.

దేశంలో అనేక మార్పులు తీసుకరావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, దానికి ప్రజల సహకారం అవసరమని సభకు అధ్యక్షత వహించిన శ్రీ ముక్తిరీ షా అన్నారు.

అనంతరం అధ్యక్షులుగా శ్రీ మహమ్మద్ నూరుల్లాబేగ్, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు ఎ. నర్సేశ్వరరావు, మొహమ్మద్ అహ్మద్ సాహెబు, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, కార్యదర్శులుగా శ్రీయుతులు నాజిదాయ్ హుసేన్, జమాల్ అహ్మద్, ఎస్. జి. షరీఫ్, కోశాధికారిగా శ్రీ ఎం. ఎ. మజీద్‌లు ఎన్నికయ్యారు. ప్రేడీయూనియన్ నాయకులు శ్రీ హైదర్ మొహియుద్దీన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

నూలు, తివాచీలు నేసే కార్మికుల వేతనాల నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 6

రాష్ట్రంలోని నూలు, తివాచీలు నేయు పరిశ్రమలో పనిచేసే కార్మికుల కనీస వేతనాలను నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిందట 20 వ తేదీ అసాధారణ గెజిట్‌లో ప్రకటించారు.

బాయిస్ వైండర్ ముడి ఒకటికి 14 పైసలు, వైరస వైండర్ 1 కి 21 పైసలు, వార్పింగ్ వైండర్ 1 కి 14 పైసలు, కాటన్ పీటర్లు ముడి 1 కి 60 పైసలు, కార్డింగ్ ముడి 1 కి 86 పైసలు చొప్పున చెల్లించాలట: ఒకటి నుండి కొమ్మిక కొండ్ల కిలో గ్రాము ఒకటికి రు. 8.60, 10 కౌంట్ల దారం కిలోగ్రాము ఒకటికి రు 10.32, పది కౌంట్ల పైన ప్రతి ఒక్క కౌంటుకు కిలోగ్రాము ఒక్కంటికి అట్టి ప్రతి అదనపుకౌంటుకు 86 పైసలు అదనము. (వి.వి.)

జి.డి.ఆర్. - భారత్ మైత్రీ బంధాలు

[జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ సంస్థాపక 27వ వార్షికోత్సవం (అక్టోబరు 7) సందర్భంగా ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాం.]

ఈ సంవత్సరం జూలై మాసంలో భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జి.డి.ఆర్.లో నాలుగు రోజులపాటు పర్యటన జరిపి (జి.డి.ఆర్.కి యిదే ఆమె తొలి పర్యటన) ఎస్. ఇ.డి. పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఎరిక్ హోనెక్కర్‌తోను, తదితర ప్రముఖులతోను అధికారిక చర్చలు జరిపారు.

ప్రధాని ఇందిరా గాంధీకి బెర్లిన్ విమానాశ్రయంలోను, తర్వాత ఎక్కడికి వెళ్ళినా అక్కడా అపూర్వమైన సాదర స్వాగత సత్కారాలు ఇవ్వబడ్డాయి.

ఆమెను శాంతిదూతగా, సాంఘిక ప్రగతికి కట్టుబడిన వ్యక్తిగా పరిగణించే బెర్లిన్ నగరవాసులు ఆమెకు హృదయపూర్వక స్వాగతమిచ్చారు.

బార్క్ జి. డి. ఆర్‌ల మధ్య సాంస్కృతిక సత్సంబంధాలున్నాయి. ఇరు దేశాలూ ఒకే కాలంలో స్వాతంత్ర్యం పొందాయి. తదాదిగా గత మూడు దశాబ్దాల కాలంలోనూ రెండు దేశాల మధ్య స్నేహ సత్సంబంధాలు కొనసాగాయి. అంతర్జాతీయ రంగంలో జి. డి. ఆర్‌ను ఏకాకిని చెయ్యాలని సామ్రాజ్యవాద దేశాలు ప్రయత్నిస్తున్న కాలం (1967) లో అనాటి జి. డి. ఆర్ ప్రధాని ఆటోగ్రోట్వాల్ భారతదేశంలో పర్యటించారు. అటు తర్వాత రెండేళ్ళకు బెర్లిన్‌లో. జరిగిన అలీన రాజ్యాల మహాసభలో ఇవహార్లాల్ నెహ్రూ రెండు జర్మనీల అస్తిత్వాన్ని గుర్తించారు.

రెండు దేశాల మధ్య 1954 లో ప్రారంభమైన వర్తక సంబంధాలు క్రమంగా పెరిగి 1975 నాటికి రు. 100 కోట్లకు చేరుకుంది. 1972లో రెండుదేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడ్డాయి.

రెండు దేశాల మధ్య సంబంధాలను, సామ్యవాదానికి, పరస్పరవాదానికి, శాంతి వెరి విధానానికి వ్యతిరేకంగాను, శాంతికి సాంఘిక ప్రగతికి అనుకూలంగా మారిపోతున్నట్లే ఏకాభిప్రాయం

విల్ ఫ్రిడ్ బైడింగ్

ప్రాతిపదిక అన్న సంగతి ప్రధాని ఇందిరాగాంధీ తన పర్యటన క్రమంలో పదే పదే నొక్కి చెప్పారు. ఇందిరాగాంధీ ఎరిక్ హోనెక్కర్లు సంతకాలు చేసిన సంయుక్త ప్రకటన కూడ ఈ అంశాలను నొక్కిచెప్పాయి.

యూరప్ భద్రతా సహకార మహాసభ ఫలితాలవల్ల ఉభయపక్షాలూ హర్షం వ్యక్తం చేశాయి. ఉద్రిక్తతల తగ్గింపునాన్ని కొనసాగించడం, యితర ప్రాంతాలకు కూడ విస్తరింపచెయ్యడం అవసరమని ఉభయ దేశాలూ భావించాయి. ప్రపంచ నిరాయుధీకరణ మహాసభ జరగాలని ఉభయదేశాలు డిమాండు చేశాయి.

భారతదేశం అనుసరించే శాంతియుత విదేశాంగ విధానాన్ని, అలీనోద్యమంలో భారత్ పాత్రనీ, ప్రపంచ శాంతికోసమూ, వలస, నయా వలస, జాతి వివక్ష విధానాలకు వ్యతిరేకంగానూ జరిగే పోరాటంలో 'భారత్ పాత్ర మహోన్నతం' ప్రశంసించాడు. జి. డి. ఆర్ శాంతి విధానాన్ని భారత్ హర్షించింది. యథాశక్తి సాధ్యమైనంత రిసర్చ్‌గా అవలంబించడంవల్ల, అంగోలా, మొజాంబిక్, గినీబిస్సావ్, కేప్‌వర్డే దేశాలు సాధించిన స్వాతంత్ర్యం, వియత్నాం, లావోస్, కంబోడియాలలో సామ్రాజ్యవాదానికి జరిగిన పరాజయం, పశ్చిమ ఆసియాలో సమస్య సక్రమ పరిష్కారంకోసం అరబ్బు జాతీయులు జరుపుతున్న పోరాటంవల్ల పోరాడ్డాన్ని ప్రకటించాయి.

ఉభయదేశాలమధ్య ఏర్పడిన జాయింట్ ఎకనమిక్ కమిషన్ ఆర్థిక, వాణిజ్య శాస్త్రీయ, సాంకేతిక రంగాలో దీర్ఘకాల ప్రాతిపదికపై సుస్థిర సహకారానికి కొత్త అవకాశాలను అన్వేషించే ప్రయత్నం ప్రారంభించింది. శాస్త్రీయ పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం మార్పిడి, దీర్ఘకాల వాణిజ్య ఒప్పందాలు, సాంస్కృతిక రంగంలో బృందాల పరస్పర మార్పిడులకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

మొత్తంమీద ఇందిరాగాంధీ జి. డి. ఆర్. పర్యటన, పరిపక్వమైంది ఉభయ దేశాల ప్రగతికి, ప్రపంచశాంతికి కోహదం చేసింది. శాంతియుత సహజీవన విధానానికి పుష్టిని చేకూర్చింది.

అమరావతిలో బాట్‌డోర్ షూటింగ్ కార్యక్రమాన్ని సందర్శించిన పత్రికా ప్రతినిధులతో ప్రసాద్ ఆర్టుపిక్చర్స్ ఎయూనిట్

కొత్త పుంతలు తొక్కిన ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ "అత్తవారిల్లు"

ఆంధ్రావతిలో పడి ఒడుపు ఎత్తైన తిప్పు మీద చిన్న గుడిపి పక్కన కాయితం మల్లె పూలని పిల్లగాలులు పలకరిస్తున్నాయి ప్రభ హుషారుగా కూనిరాగాలు తీస్తూ, యూనిట్ జనాన్ని, కొత్త నటుల్ని పరిచయం చేస్తూ, పత్రికల వాళ్ళతో సవ్వడులతోస్తూ అష్టావధానం చేస్తోంది.

వాటుసారిలాటి ఎన్నో గొప్ప చిత్రాల్లో కీలకమైన సన్నివేశాలు చిత్రీకరించిన తీరం అదే. మునలి కాకాల మరణకయ్య మీద పడి ఉన్నాడు హీరో నరసింహారావు దూరంగా రెప్పు తిప్పకుండున్నాడు ఊరంతా కదిలివచ్చి దూరంగా నిల్చొని క్యూరియస్‌గా చూస్తోంది

కాకరాల తప్పిపోతున్నా డెందుకు? ప్రత్యగాత్మ ఎక్కడలో యూనిట్‌ను తంపుతున్నాడెందుకు? అంటూ అన్నిటికీ అరాతీసే పత్రికలవార్త యక్ష ప్రశ్నలకి ప్రభ గొంతు సవరించి ప్రారంభించింది.

"సన్నివేశంగా సాంప్రదాయంగా ఉండే పలెటూరిపిల్ల (నేనేలెండి) ఆ పిల్లకి ఇక్కడ పడిన నడిపి తాత అంటే అంతు లేని ప్రేమ. మరో అధునిక యువకుడు అమ్మనీ నాన్ననీ చివరికి కట్నాన్ని కూడా కాదని కాలదన్ని ఈ పిల్లని చేసుకున్నాడు. కాపురానికి వెళ్ళిన ఈ అమాయక పేడికి అత్తగారింటి వరకటమయింది. కానీ మూడేళ్ళ లాటి సహనంతో అత్తనీ మావనీ మార్చి ఇలాను వర్షం చేసింది ఇలాలు ఆదీ కథ

అత్తవారింటి దగ్గర్నుంచి ఓ రోజు అనందం దాగి పరవమీద నది తీరాలి ఒడ్డుకు వచ్చే వరికి తాత కాకరాల దావు బతుకుల మధ్య ఉన్నాడు - ఇదీ షూటింగ్.

ఛాలెంజ్!

కనిపిస్తా ఎలాకిగా ఉండే పాత్రలు, ప్రసాద్ ఆర్టు పిక్చర్సువారు ఈ పాత్రి సీరియస్‌గా ఉత్తమ కారిణిగా ఉన్నపాత్రలు ఎక్కువగా చేసినకొద్దీ తత్పాత్రఒకాలెంజ్ అయ్యిందన్నది ప్రభ.

ప్రస్తుతం సంసారంలో సరిగమలు, స్వర్గానికి నిచ్చెనలు, మహాసుదాపుడు, మంచికి మరో పేరు దాన వీర శూర కర్ణ, మదురస్వప్నం, ఇదెక్కడిన్యాయం, సాక్షాత్కారం 20 అంతాంతమీద సినిమా ఇంకా ఏదేదో పేర్లు గుర్తు లేని 15 తెలుగు, తమిళ, మళయాళ చిత్రాల్లో నటిస్తున్నానంది ప్రభ.

మనా అత్తగారిగా "ఆడుపిరిం" లాంటి కాటిలో నటించానీ, హిందీతెరకు కూడా వీలుంటే నిజానీ ఆశపడుతున్నానంది (ఆశ తీరదనుకున్నట్టుగా ఊపుతూ)

మరో రోజా మహిజా

వర్తకిగా, నటిగా అందాల బొమ్మగా ముద్దుగుమ్మగా తెలుగు రంగస్థల ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న మహిజా (ప్రఖ్యాత రంగస్థల రంగస్థలతార శాంత సహిదా కుమార్తె) ముద్దు హీరోయిన్ ఆశలకు ఆశాంతనగానించే పెళ్ళి కూతురుగా కనిపిస్తుంది.

గంభీరమైన వ్యక్తిత్వంతోనూ, కోకిల పాత్రల్లోనూ తెలుగు తెరపై ఈనాటుంచు కనిపిస్తున్న నీతాంత ఈచిత్రంలో గయ్యాళి అత్తగా ప్రత్యక్షమైనపుడుంటే, కోడలును రంగరంపాన పెడే అమెకు కలో కల్పించి కళ్ళెంచేసే మరో చిన్న పాత్రలో రంగుల తెరకు మరోరోజాతతకొట్టేస్తున్నది మహిజా.

తెలుగు తెరపై కొత్త ముఖాలకు రాను రాను మరింత అవకాశం, ప్రాధాన్యత వస్తోంది. ప్రత్యేకగాళ్ళలాంటి వాడు దీనికి తోడ్పడుతున్నారు. ఇది శుభ సూచన.

భారీ సూపర్ హిట్లకు పేరుమోసిన ప్రసాద్ ఆర్టు పిక్చర్సువారు ఈ పాత్రి గాళ్ళ, విడుదల సమయం.

హీరో శపథం

కట్నం తీసుకోనని హీరో శపథం చేసే ధృశ్యాన్ని హైదరాబాద్ మజుంభవన్‌లో చిత్రించారు. అక్కడ యువకుల సమావేశంలో యువజననాయకులు పుల్లారెడ్డి, ప్రసంగించడం అదృష్టం

బ్యూటీ కారు

విజయవాడ ఎగ్జిబిషన్‌లో వేలాది ప్రజలను ఆకర్షించిన బ్యూటీ కారును చిత్రంలో హీరో రూపొందించే ధృశ్యాలను కారు కనిపెట్టిన శ్రీ రామయ్య గారేతలో చిత్రించారు.

ఈ నెల ప్రారంభంలో చిత్రీకరణ ముగిసింది. నరసింహారావు, ప్రభతోపాటు జి వరలక్ష్మి, కాకరాల, నటి, లక్ష్మి కాంత్, మోహన్‌బాబు, సుపర్ణి, విజయ భాస్కరి, పరకాయల సత్యనారాయణ మూర్తి, నీతాంత, మహిజా, జయసుధ, మద్దాలి సుశీల, సుధాకర్, రేవగిరిరావు, రమణ్, కిలిక్కి, అవరీనాథ తదితరులు నటిస్తున్నారు

కథ: కె. సత్యవతి సంగీతం: తులసి రావు, ఛాయాగ్రహణం: జి. పి. రెడ్డి, మాటలు: గవేష్‌పాత్రో. పాటలు: ఆత్రేయ ఆరుద్ర, నారాయణరెడ్డి కూర్పు: కృష్ణస్వామి, సేకప్ చౌదరి, రాము, నిర్మాణ నిర్వహణ: పూర్ణచంద్రరావు, చిత్రానువాదం, దర్శకత్వం: కె. వ్రత్య

"పెళ్ళాడే బొమ్మ" కోసం గిరిబాబు, రంగనాథ్

'పెళ్ళాడే బొమ్మ'

అక్టోబరు 9 న విడుదల

త్రైతల మధ్య, వయసు వగల మధ్య అంతరాలంటూ ఉండేవేగా. ఎవరికైనా తెలుసా. తెలియదు. తెలియబడ్డదు. అలాగే మనుషుల మధ్యగల మమతల్ని కూడా వంపుతాయి - మనుష్యుల్ని బొమ్మలుగా చేసి ఆడిస్తాయి. ఆ ఆటలోని ఆనవాళ్ళు తెలుసు? ఏవీ తెలియదు. అందర్ హృదయాలలోనూ వస్సీటి జల్లులు జల్లిన ఓ బొమ్మ - అలాటి ఆటలో పలిగి - తాను వస్సీటి జల్లును చలుకోలేక - అమ్మరుపు జలు వారింది. ఆ బొమ్మకానికి పెళ్ళిపోయింది. తత్ఫలితి దర్శకత్వంలో - గొట్టిపాటి ఆనందమోహన్ సమర్పిస్తున్న సవరన భరిత చిత్రమే 'పెళ్ళాడే బొమ్మ'.

ఈ తరం, అతరం కలలోపడ్డజనవళిలో నటేష్.

కొత్త వరవళ్ళు దిద్దిన - రంగనాథ్, గిరిబాబు భారతి, జయచిత్ర, పద్మజాభం, ప్రభాకర రెడ్డి, సుమత, అజ్జాజనార్దనరావు, రావి కొండలరావు, జూలూ భానుమతితో బాటు నాగభూషణం, దేవదాసు, జల్లా రామలింగయ్య, రాజశ్రీ, సమవర్తులు అరిదినటులుగా పాల్గొన్న రవవత్తర చిత్రం "పెళ్ళాడేబొమ్మ"

సుమనోజ్ఞ స్వరాలను కూర్చి పద్యం సంగీతం, విశ్వేశ్వరపూలు విరబిమ్మే కన్నుప్పుడాయా గ్రహణం, దేవేంద్ర మాటలూ, సి నారాయణరెడ్డి ఆరుద్ర, గోపీ పాటలూ, కోటగిరి గోపాలరావు కూర్పుతో తయారయిన సమనోజ్ఞ సమంజుల చిత్రం

నిర్మాతలు: బొమ్మా ప్రభాకరరెడ్డి, గూడూరు వెంకట్రామయ్య చౌదరి.

సహ నిర్మాత: వసంత నీలకాంతమ్మ.

విడుదల: ఆంధ్ర; కాదు, పీడెడ్;

దక్షిణమధ్య రైల్వే

విజయవాడ - గూడూరు రైల్వే విద్యుదీకరణ

టెండరు నోటీస్

నెం. వి. జి ఆర్. ఇ. / సిరీస్ /1

విజయవాడలో నెలకొల్పు దలచిన విద్యుత్ లోకోషెడ్‌కు పంపకంచేసి సీలువేసిన టెండరును యీ క్రింద పంపకం చేసినవారు 1976 నవంబరు 10వ తేది మధ్యాహ్నం మూడుగంటలలోగా కోరుతున్నారు.

సీరియల్ నెం.	పని వివరం	సుమారుగా విలువ రూపాయలలో	ధరావత్తు డబ్బు
1.	దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ విద్యుత్ లోకోషెడ్‌కు రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ - ఇన్.సీటు ఫిక్సడ్ పైర్స్ మరియు అండర్ - రీపేడ్ పైర్స్‌ను సరఫరా చేయడం.	12 00 000	20 000

ఏసీ కాషియర్, దక్షిణమధ్య రైల్వే, సికింద్రాబాద్ మండలి డివిజనల్ కాషియర్ (పే), దక్షిణమధ్య రైల్వే విజయవాడ హబ్లీ, సికింద్రాబాద్, షోలాపూర్ మండలిగాని, లేదా దక్షిణమధ్య రైల్వేకాని ఎస్టేషన్ మాస్టర్ మండలిగాని వ్యక్తిగతంగా రు 25 చెల్లించి 1976 నవంబరు 8 సాయంత్రం 5 గంటలలోగా టెండరు ఫారాలు పొందవచ్చు. టెండరు ఫారాలు కాలాన్ని అభ్యర్థిస్తూ జతచేసిన ఉత్తరంతోబాటు రు 30 మనిఆర్డరు రశీదును 1976అక్టోబరు 28 లోగా పై చిరునామాలకు పంపి పోస్టుద్వారా టెండరు ఫారాలు పొందవచ్చు. టెండరులను విర్రీత ఫారాలతో పంపాలి. ఈ దిగువ

తూది దశకు చేరుకున్న ఆఫ్రికా ప్రజల పోరాటం

వర్ణ వివక్ష కమిటీ సమావేశంలో శ్రీ చావన్ ప్రసంగం

జనీవా, అక్టోబరు 5

ఆఫ్రికా ప్రజల దీర్ఘకాలిక పోరాటం విజయం సాధించే రోజు ఎంతో దూరం లేదని, తుదిదశకు చేరుకున్న ఈ పోరాటం విజయం సాధిస్తుందనటంలో ఎటువంటి అనుమానంలేదని విదేశాంగశాఖ మంత్రి శ్రీ వై. బి. చవన్ నేడిక్కడ ప్రకటించారు.

జనీవా వర్ణ వివక్ష నిర్మూలన కమిటి సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఆఫ్రికా ప్రజల విముక్తి కొరకు జరుగుతున్న పోరాటానికి భారత్ ఇస్తున్న మద్దతును ఆధిపత్యం చేయడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

వర్ణ వివక్ష అంతర్జాతీయంగా అందరికన్నా గొర్లైంది. స్వాతంత్ర్యం, జాతి సమానత్వం కోసం పోరాటం కొన్నిశతాబ్దాల క్రింద ప్రజల మనసుల్లో ఏర్పడింది. స్వాతంత్ర్యానికి, సమానత్వానికి మరో ప్రత్యామ్నాయం లేదు అని ఆయనన్నారు.

ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో అసంపూర్ణ విప్లవం వుంది, ఐ.నా.స సవిత్ర కర్తవ్య నిర్వహణలో ఐ. రా. స ప్రత్యేక కమిటీ త్వరితంగా విజయం సాధించగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఈ నిర్బంధ వ్యతిరేకంగా సమరశీలమైన అహింసను రాజకీయ ఆయుధంగా వాడాలనే భారత మహాత్మాగాంధీకి దక్షిణాఫ్రికాలోనే కలిగింది తరువాత బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా రాజకీయ అహింసను ఆయన గట్టి ఆయుధంగా వినియోగించారని ఆయనన్నారు

కమిటీ సమావేశంలో నైజీరియా అధ్యక్షుడు హారుమన్ కొంత ప్రసంగిస్తూ ఆఫ్రికా స్వాతంత్ర్య పోరాటానికి మద్దతు నివ్వటంలో మా, వర్ణవివక్ష దూరదారవిధానాలలో మహాత్మాగాంధీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రముఖపాత్ర వహించారని అన్నారు.

దక్షిణాఫ్రికాలో వర్ణవివక్షకు గురైంది కేవ వంవత్సరాల క్రిందే భారత్ జనీవాలో ప్రస్తావించి దానిని అంతర్జాతీయ సమస్యగా చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

ఉగాండా, మలా, ఇండోనేషియా, పెరూ తదితర దేశాల ప్రతినిధులు భారత్ కృషిని అభినందిస్తూ ప్రసంగించారు.

ప్రత్యేక సమావేశాన్ని జరిపి భారత్‌ను ప్రకటించిన్నందుకు కమిటీ తర్యకు శ్రీ చవన్ అభినందించారు.

భారత దేశం ప్రపంచంగా 1946 లోనే వర్ణ వివక్ష సమస్యను ఐ. రా. సముందు పెట్టిందని అన్నారు మొత్తం ఆఫ్రికా, అసియాలో ఎక్కువ ప్రాంతం వలసపాలన క్రిందనే వున్నాయన్నారు

మహాత్మా గాంధీ హయాంలో భారత దేశం వర్ణ వివక్ష సమస్యను అంతర్జాతీయ స్థాయి సమస్యగా చేసిందని శ్రీ చవన్ అన్నారు.

దక్షిణాఫ్రికాలో మహాత్మా గాంధీ వర్ణ వివక్షతను వ్యతిరేకంగా జరిపిన పోరాటం అనుభవాలను ఆయన తిరిగి గుర్తు చేశారు.

దక్షిణాఫ్రికాలోని నూరిత్ ఇర్గ్‌లో మహాత్ముని రైలు పెట్టె నుంచి బలవంతంగా క్రిందకు త్రోసి తెల్లవారికి ఆ స్థానాన్ని కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

పార్లమెంటులో ఆయనపై ఆత్యంత పాశవికంగా దాడి జేసిన విషయాన్ని కూడా గుర్తు చేశారు

117 మంది సాక్షులకు నోటీసులు

న్యూఢిల్లీ, అక్టోబరు 5

న్యాయమూర్తి కమిషన్ విచారిస్తున్న 28 ఆరోపణలలో 5 ఆరోపణలకు సంబంధించి దర్యాప్తు అధికారులు విచారించిన 117 మంది సాక్షులకు, తమ అఫిడవిట్లను నేరుగా కమిషన్‌కు సమర్పించవలసిందిగా నోటీసులు జారీ చేయాలని కమిషన్ ఆదేశించింది.

కమిషన్‌కు చేరిన అఫిడవిట్లను ప్రభుత్వం, ప్రతివాదులు కోరితే అఫిడవిట్లను దాఖలు చేసుకోవడానికి వీలుగా జారీ చేయడం జరుగుతుందని కమిషన్ నేడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.

ఎలెక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధి

బెంగుళూరు, అక్టోబరు 5

కర్నాటకలో ఎలెక్ట్రానిక్స్ పరిశ్రమను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పరచడంజరుగుతుందని రాష్ట్ర ఆర్థిక మరియు పరిశ్రమలమంత్రి శ్రీ వీరప్ప నేడిక్కడ వెల్లడించారు.

ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ రంగంలోని ఎలెక్ట్రానిక్స్ కార్పొరేషన్ రు. 25 కోట్లు వెచ్చిస్తుంది.

ఎలెక్ట్రానిక్స్ పరిశ్రమకు ప్రభుత్వం ప్రత్యేక పారిశ్రామిక జాబితాను ఏర్పాటు చేస్తుందన్నారు.

ఎగుమతి ప్రాధాన్యంగల ఎలెక్ట్రానిక్ వాణిజ్యాల ఉత్పత్తికి ప్రభుత్వం ప్రోత్సాహమిస్తుందన్నారు.

మెషిన్ ద్వారా మనియార్డర్లు బుకింగ్

న్యూఢిల్లీ, అక్టోబరు 5

భారతీయ పోస్టు ఆఫీసులలో మనియార్డర్ కార్యక్రమాలు ఎలెక్ట్రానిక్ యంత్రాలలో ప్రవేశపెడుతున్నాయి. ప్రయోగాత్మకంగా మొదటిసారిగా మనియార్డర్లు బుక్ చేసుకునే కార్యక్రమం ఒక మెషిన్ నిర్వహిస్తున్నది.

న్యూఢిల్లీలో పార్లమెంటు వీధిలోగల ఒక పోస్టాఫీసులో మనియార్డర్లు బుక్ చేసుకునే యంత్రం పనిచేయటం ప్రారంభించింది.

పద్నాలుగు సాధ్యాలను, పిన్నులను ఉత్పాదకపరచు పెంపు చేసేందుకు ఈ పథకం ఉద్దేశింపబడింది.

కర్నాటక గవర్నర్‌చే ఆర్డినెన్సు

బెంగుళూరు, అక్టోబరు 5

రాష్ట్రంలోని ప్రయివేట్ సర్వింగ్ హోంలను క్రమబద్ధంచేసే దాటిపై ఆజమాయిషీ చేయడానికి వీలు కల్పించే ఆర్డినెన్సును కర్నాటక గవర్నర్ శ్రీ ఉమాకాంత్ దీక్షిత్ ప్రకటించారు.

నాటో దేశాల వత్తిళ్లు

సోవియట్ సైనిక బలగాలపై బ్రెజ్నెవ్ వివరణ

మాస్కో, అక్టోబరు 5

నాటో దేశాలనుండి నిరంతరం సైనిక వత్తిడి వస్తున్నందువలనే సోవియట్ యూనియన్ ఇతరసోషలిస్టుదేశాలు తమ బలగాలను పెంపు చేసుకుంటున్నాయనిసోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ నేడు చెప్పారు.

క్రెంచ్ టెలివిజన్ కిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పై విధంగా పేర్కొన్నారు.

తూర్పు, పశ్చిమ యూరప్ అంతటా బ్రెజ్నెవ్ ఇంటర్వ్యూ ప్రసారం చేయబడింది.

ఈ ఆయుధ పోటీ వల్లనే తమ దేశ సైనిక శక్తిని పెంపు చేసుకోవలసి వచ్చిందని ఆయనన్నారు

సోవియట్ యూనియన్ ఎవరిని బెదిరించలేదు. ఇక ముందు బెదిరించదు కూడా. నాటో దేశాలు సైనిక బలగాలను తగ్గిస్తే, సోవియట్ కూడా అందుకు సంసిద్ధంగా వుందని ఆయన చెప్పారు.

అంతర్జాతీయ ఒడంబడికలకు కట్టుబడి వుండడానికి సోవియట్ యూనియన్ నిర్విరామంగా కృషి చేస్తున్నదని, ఈ మేరకు కొన్ని ప్రతిపాదనలుకూడా చేసిందని బ్రెజ్నెవ్ అన్నారు.

ఆయుధాల ఉత్పత్తికి వ్యతిరేకంగా పోరాటం నిర్విహించాల్సిన అవసరత ఏర్పడిందని దేశాలుఅధినేతలు ఈ సమస్యను శ్రద్ధగా పరిశీలించాలని కోరారు.

ఆయుధాల ఉత్పత్తిని పరిమితం చేయడంలో కొద్దిపాటి విజయాలు సాధించబడిన మాట వాస్తవమే అయినా దానిని సంతృప్తికరమైనదిగా పరిగణించవలసిన పనిలేదు.

ఆయుధాల తగ్గింపు ప్రయోజనకరమని ఎవ్వరూ కాదనలేనిమాట నిజమే. అయినా వాస్తవానికి కొందరు ఈ విషయంలో అడ్డుపుల్లలు వెడుతున్నారని విమర్శించారు,

సోవియట్ ఆయుధశక్తి గురించి పశ్చిమ దేశాలు విలువలవలవలగా వర్ణిస్తున్నాయని తెలిపారు.

ఆయుధాల ఉత్పత్తిపరిగ్గించడానికిగాను ఎప్పుడూ సిద్ధంగానే వున్నామని మరోమారు స్పష్టీకరించారు.

మంగళగిరిలో బలహీన వర్గాలకు స్టేట్‌బ్యాంక్ రుణాలు

మంగళగిరి, అక్టోబరు 3

ప్రజాని 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలుపరించి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మంగళగిరి బ్రాంచి వారు మంగళగిరిలో జాబితాకు బట్టలు అల్లికపని జీవించే 41 హరిజన కుటుంబాలకు రు. 12,300 రుణ సహాయం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మంగళగిరి బ్రాంచి మేనేజరు శ్రీ రమణరావు, స్మాల్ స్కేల్ మేనేజరు శ్రీ మల్లికార్జునరావు మాట్లాడుతూ ఈ రుణ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేదలను కోరారు. (వి. వి.)

కల్తీ నేరానికి జరిమానాలు

మాచెర్ల, అక్టోబరు 5

గుంటూరుజిల్లా మాచెర్లలో కల్తీ వేడి పళగనూనె అమ్మినందుకు చిన్న దిన కొట్యయ్యకు రు 400/. రు. పాలలో కల్తీ చేసినందుకు తురకా వెంకటేశ్వర్లుకు రు 500/. రు గురజాల 1 వ తరగతి మేజిస్ట్రేటు శ్రీ డి సుబ్రహ్మణ్యం జరిమానాలు విధించారు. స్థానిక ఫుడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె వెంకటేశ్వర్లు కేసులు నమోదు చేశారు. శ్రీ వి రాధాకృష్ణమూర్తి ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

సోవియట్‌తో భారత్ వాణిజ్యం పెంపుకై పరిశీలన

మాస్కో, అక్టోబరు 5

భారత రాయబారి శ్రీ బి. కె. గుజ్రాల్ నిన్న సోవియట్ విదేశ వాణిజ్య మంత్రి నికొలాయ్ పాత్రోలిచెవ్‌తో సమావేశమై సోవియట్ యూనియన్‌తో భారత్ వాణిజ్యం పెంపుకు గల అవకాశాలను పరిశీలించారు

ఈ తర్వాత 90 నిమిషాల పాటు జరిగాయి గత జూన్‌లో సోవియట్‌లో ప్రధాని శ్రీమతి గాంధీ పర్యటన ముగింపు సందర్భంగా విడుదల చేసిన సంయుక్త ప్రకటన సమీక్షించి, 1976-80 కి సంబంధించిన సుదీర్ఘమైన భారత-సోవియట్ వాణిజ్య ఒప్పంద పరిధిని దాటి యీ తర్జనలు జరిగాయి.

ఎలక్ట్రానిక్స్, జౌళి వ్యవసాయ రంగాలలో ఉభయదేశాల మధ్య ఉత్పత్తి సహకారం, పారిశ్రమికతకు సంబంధించిన సహకారం, తదితర విషయాలను ఈ సందర్భంగా చర్చించారు.

1976 సంవత్సరానికి సం బంధించి భారత్-సోవియట్ వాణిజ్య వార్షిక ప్రణాళిక అమలును సమీక్షించే విధిత్రం వాణిజ్య మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రేమకుమార్ వాయకత్వాన భారత వాణిజ్య ప్రతినిధివర్గం మాస్కోలో సర్వర్తిస్తున్న సందర్భంగా యీ సమావేశం జరిగింది.

తర్వాత సందర్భంగా, 1976 వాణిజ్య ప్రణాళిక సంతృప్తికరంగా అమలుజరుగుతున్నట్లు సోవియట్ విదేశ వాణిజ్యమంత్రి, భారత రాయబారి అభిప్రాయపడ్డారు.

1977 సంవత్సరానికి సంబంధించిన వాణిజ్య ప్రణాళికపై కూడా ప్రాథమిక తర్జనలు జరిగాయి

అవసరాలను దృష్టిలో పెట్టుకొని పొగాకు ఉత్పత్తి క్రమబద్ధం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, అక్టోబరు 5

దేశంలోను, విదేశాలలో వున్న డిమాండు సమీక్షించి పొగాకు ఉత్పత్తి క్రమబద్ధంచేసి అవసరమైతే ఖేయడం జరుగుతుందని పొగాకుబోర్డు చైర్మన్ శ్రీ మురళీధర్ నేడిక్కడ వెల్లడించారు.

పొగాకు ప్రాంతం విస్తరణను కూడా అదుపు చేయడం జరుగుతుందన్నారు

వేట పాయంత్రం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, ఉత్పత్తిదారులు గిట్టుబాటుధర అభిలషించి చేయడమే బోర్డు ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

జాతీయ ప్రాధాన్యతపై పొగాకుగ్రేడులను నిర్ణయించే కొన్ని ప్రమాణాలైన నల్లదనం, పరిమాణం, నాణ్యతలను బట్టి ఆధారపడి గిట్టుబాటుధర నిర్ణయిస్తోందని, దీనివల్ల ఉత్పత్తిదారుల ప్రయోజనాలను పరిరక్షించడానికి, అదే సమయంలో ఎగుమతుల అభివృద్ధివల్ల ప్రత్యక్షమవుతున్న అవకాశాలను వినియోగించుకోవడానికి వీలవుతుందని ఆయన వెల్లడించారు.

ప్రామాణిక మైన జాతీయ పొగాకు గ్రేడులకు సంబంధించి "ప్రామాణిక ఒప్పంద రూపాలను ప్రవేశపెట్టడం ద్వారా అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించి ప్రామాణీకరణ కొంతమేరకు ,వనేశపెట్టాలని బోర్డు తలపెట్టినట్లు ఆయన ప్రకటించారు.

యూరప్‌లో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడి వందువల్ల అదనంగా పొగాకు ఎగుమతికి పొసుకూల పరిస్థితులు వున్నట్లు కనిపించబడుతున్నప్పటికీ దేశంలో క్రమబద్ధరహితంగా పొగాకు ఉత్పత్తి చేయడాన్ని బోర్డు అనుమతించదని ఆయన పేర్కొన్నారు.

ఏమైనా, అంతర్జాతీయ వాణిజ్యంలో, ప్రత్యేకించి జపాన్, ఇరాన్, తూర్పు ఉత్తర ఆఫ్రికా దేశాలు, అమెరికాలో పైకం కొత్తమార్కెట్లలో ప్రవేశించడానికి బోర్డు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు

రాష్ట్రంలో వర్జీనియా ఫ్లూక్యూర్డ్ పొగాకును క్రమబద్ధం చేసే దృష్ట్యా ఉత్పత్తిదారుల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని బోర్డు ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. వీయన్ ఏ పొగాకు ఫ్యూక్లర్లు పైకం బోర్డులో రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం, పొగాకు అభివృద్ధి పైకోరేటేట సహకారంతో ఉత్పత్తిదారులకు శిక్షణ యిచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు

పొగాకు రీండ్లు, ప్యాకర్లు, ఆక్షన్లు అందరూ కూడా బోర్డులో రిజిస్టర్ చేసుకోవాలన్నారు.

అంతే కాకుండా, పొగాకు, పొగాకు ఉత్పత్తుల ఎగుమతిదార్లందరూ కూడా బోర్డులో రిజిస్టర్ చేసుకోవాలి.

1975 76 లో రు. 91 కోట్ల విలువచేసే 71 వేల టన్నుల పొగాకును ఎగుమతి చేయడం జరిగిందని, ఈ ఏడాది, రు. 110 కోట్ల మేరకు చేరే అవకాశ ముందని ఆయన పేర్కొన్నారు.

లక్ష 28 వేల హెక్టార్లలో వర్జీనియా పొగాకును సందించడానికి, అనుమతించాలని కోరుతూ దరఖాస్తులు అయిన తెలిపారు.

పొగాకు ఎగుమతుల జాతీయ పదస్సు

హైదరాబాదులో వచ్చేనెలలో పొగాకు ఎగుమతుల జాతీయ పదస్సు జరుగుతుందని, విదేశాలలోవున్న విగారెట్ ఉత్పత్తిచేసే సంస్థలకు చెందిన పొగాకు కొనుగోలుదారుల ప్రతినిధులు ఇందులో పాల్గొంటారని అయిన తెలిపారు.

సైన్సులేఖ

గృహ నిర్మాణంలో పొదుపుపద్ధతులు

ప్రజలలో రోజురోజుకి లక్షలాది మందిప్రజలకు ప్రభుత్వం ఉచితంగా ఇళ్ల స్థలాలను సమకూరుస్తున్నది. వీరిలో అధికసంఖ్యాకులు బలహీనవర్గాలకు చెందినవారు. అధిక శాతంగా ఇళ్లను నిర్మించుకునే ఆర్థిక స్తోమత వీరికి లేదు. అందువల్ల చౌకగా, మన్నికగా వుండే ఇళ్లను నిర్మించుకొనడానికి తగువద్ధతులను రూపొందించడం జరిగింది

మట్టిగోడలు వానిపోకుండా చేయడం

మట్టి గోడలతో ఇళ్ళు కట్టుకునే పద్ధతి మన గ్రామాలలో ఇంకా విస్తృతంగా అనుసరించడం జరుగుతున్నది. పేటి లోపల్ని ఇళ్ళ గోడలు వర్షానికు వాని కూలిపోకుండా నివారించడానికి ఒక ప్రక్రియను రూపొందించడం జరిగింది. ఇది చౌకగా అనుసరించదగినది మన్నికమైనది కూడా. 25 కిలోల బాలను కలిగిన 50 లీటర్ల కరవనాయర్‌లో కలపాలి. ఇది తల్లరాక-వడగట్టి మందులు తల్లడానికి ఉపయోగించే స్ప్రే సంపులో దీనిని మట్టి గోడంపై తల్లాలి. ఈ సంపులు ఈ రోజులలో ప్రతి వంటాయకీ అనేకరోజులలో అమ్ముతూనే వుంటాయి. ఒకసారి ఈ ద్రావణాన్ని తల్లి, వారాగు గంటల తర్వాత మళ్ళీ తల్లాలి. ఈ ద్రావణం తల్లిన గోడలు ఆనాక బూడిదరంగులో వుంటాయి. కాబట్టి అనుకుంటే ఒక కిలో సున్నంలో 75 గ్రాముల పర్వమ (గోమ) కలిపి ఈ గోడలకు వెల్లవేసుకుంటే బెల్లగా కనిపిస్తాయి. అనేక ఇళ్ల మట్టి గోడల బయట భాగంపై పైన సూచించిన విధంగా ఈ ద్రావణాన్ని ప్రయోగించడం జరిగింది పరీక్షగా అనేకసార్లు తుంతర్వృష్టి జరిగినా ఈ గోడలలో ఒక్క చుక్క నీరు కూడా ఇంకలేదు. ఈ పూత నాలుగైదేళ్ళు కట్టుకిట్టంగా వని చేస్తుంది. ఈ పూతకు, వెల్లవెయ్యడానికి కలిపి తదుపు మీరుదుకు రూపాయిన్నర కంటే ఎక్కువ అవ్వదు.

నిప్పంటుకోని తాటాకులు

మన గ్రామాలలోని ఇళ్ళలో హెచ్చు భాగం పూరిళ్ళు. తాటాకు, గడ్డి, వెదురు మొదలైన వాటితో వీటి కప్పులను తయారు చేస్తారు. ఈ కారణంగా ఇవి తరచు అగ్ని ప్రమాదాలకులోనై విశేషమైన ఆస్తినష్టానికి కారణ భూతమవుతున్నాయి. ఈ నష్టాన్ని నివారించే నిమిత్తం ఈ తాటాకు, గడ్డి, మొదలైనవి నిప్పుకు అంటుకొనివిధంగా భద్రత కల్పించడానికై అనేకప్రయోగాలు జరిగాయి. అన్నిటి పరిశీలించిన్న వీటిని తయారుచేయడానికి కొన్ని ప్రక్రియలను రూపొందించడంతప్పకూడా జరిగింది.

డైఅమోనియం హైస్ఫేట్ 99.95% బరువు పొటాషియం క్లోరైడ్ 0.05 భాగం బరువు కలిపి ఈ మిశ్రమం 14 భాగం ఉండే విధంగా వీటితో కలిపి జారిలో జాబితాలు లేక కప్పుకు వినియోగించే పూతకిడ్డి మెత్తలైన జాబితి 10-12 గంటలు జావపెట్టాలి. ఆ తరువాత ఇలాటి కప్పులను వేసిన తర్వాత ఈ ద్రావణాన్ని కప్పుపై సమరీతి పరిచి తల్లాలి దీనివల్ల ఆకులలోని పిండి పొట్టు కొని వెళ్ళడం తగ్గి కప్పులకు ఉపయోగించిన పొగాగ్రి ఎక్కువకాలం మన్నడానికి అవకాశం కలుగుతుంది. పైగా తదనపు మీరుదు కప్పులను ఈ విధంగా పటిష్టం చెయ్యడానికి రు. 5.50 రూపాయలుమాత్రం అవుతుంది. దీని పరిధంగా కప్పు ఎక్కువ రోజులు మన్నుతుంది ఈ దృష్ట్యా ఇదే మంచి పెద్ద అర్థ్య కాదు

ఉక్కు సిమెంటు లేకుండా ఇళ్లు

పట్టణాలు తక్కువగా వుండే సిమెంటు, ఉక్కు వంటివాటి అవసరంలేని విధంగా ఇళ్లను నిర్మించే పద్ధతులను రూపొందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందరికీ ఇళ్లు అన్న ధ్యేయంలో చౌకగా ఇళ్లను నిర్మించడానికి ఈ పద్ధతులను రూపొందించడం జరిగింది.

ఈ పద్ధతి క్రింద ప్రధానంగా ఇటుకలు, పెంకులు, కలప సామగ్రి మాత్రమే ఉపయోగిస్తారు. ఇవన్నీ అనేక గ్రామాలలో సులువుగా లభిస్తాయి. పైగా ఈ నిర్మాణ పద్ధతి కూడా సులువైనది కావడంవల్ల నిపుణులైన జాతికే ప్రమేయ పడవలసిన అవసరం కూడా వుండదు.

పదార్థములను తయారుచేసే ప్రక్రియలు కూడా రూపొందించడం జరిగింది. మొదట ఊర, మట్టి, నీరు కలిపి ఉండలుగాచేసి జాలిని ఎండలో ఎండబెడతారు. తరువాత బట్టీలో ఈ ఉండలను కాలుస్తారు. కాల్చగా వచ్చిన పదార్థాన్ని మెత్తటి పొడిగా మర పడతారు. ఈ పొడిని సున్నంలో కాని, సున్నం ఇసుకలో కాని కలిపినప్పుడు గోడలకు పూత పూయడానికి తక్కువగా ఉపయోగపడుతుంది. ఊర, సున్నపు మడ్డి కూడా విస్తారంగా దొరుకుతాయి పైగా ఈ పద్ధతిలో వుండడు కనుక ఈ పదార్థం చౌకగా అవిస్తుంది.

పీచు రద్దునుంచి ఇళ్ళకప్పు సామగ్రి

దేశంలో ఇళ్ళ నిర్మాణ కార్యక్రమాలు ఇటీవలి కాలంలో వేగాన్ని పుంజుకోవడంతో ఇళ్ళ కప్పులకు చౌకగా తగు సామగ్రిని రూపొందించవలసిన అవసరం ఏర్పడింది. అందువల్ల కలప రద్దులోను, కొబ్బరి, జాతి నార రద్దులుంచి ఈ పదార్థాలను తయారు చేసే ప్రక్రియలను రూపొందించడం జరిగింది. ఈ పద్ధతి క్రింద కలప రద్దుని పీచు రద్దుని ఇసిగ అంటే రెండు గంటల పాటు నానబెట్టి, ఆ తరువాత దానినుంచి పీచుని పిండివేస్తారు. ఆ తరువాత పొడి పిసుకుడును కలిపి, దానిని వలకలుగాచేసి మూసలలో పెట్టి 3, 4 గంటలపాటు బరువు పెట్టడం జరుగుతుంది. ఆ తరువాత దీనిని మూసలనుంచి తీసి ఆరబెట్టడం జరుగుతుంది. ఈ రేకుల తయారికి హెచ్చు పెట్టుబడిగాని, జాతి యంత్రాలుకాని అవసరం లేకపోవడం విశేషం, ఈరేకులపై ప్రత్యేకమైన పొడితో పూత వేస్తారు. ఇళ్ళ కప్పులకు ఇది బాగా పనికి వస్తాయి.

చిన్నరకం గాడేలు

ఇళ్ళ నిర్మాణంపై పరిశోధనతోపాటు గ్రామీణ పరిశ్రమలు కేంద్ర గ్రామీణ నిర్మాణ పరిశోధన సంస్థ గ్రామీణ ప్రాంతాలలో చిన్న తరహా ధాన్యం గాడేల సమానాలను కూడా రూపొందిస్తున్నది. వీటిలో 1 నుంచి 3 టన్నుల వరకు ధాన్యం నిల్వ చేయవచ్చు. ఇటుక, కాంక్రీటులతో వేల అడుగున పైకా కూడా నిర్మించడానికి అనువైన గాడేల సమానాలను ఈ సంస్థ రూపొందించింది. స్థానికంగా లభించే వెదురు మట్టి కలప కర్రలలో ఒక టన్ను ధాన్యం నిల్వకు ఉపయోగించే గాడేల సమానాలను కూడా ఈ సంస్థ ఇప్పటికే రూపొందించింది. ఈ మినీ గాడేల నిర్మాణంలో ఏమీంటు, కాదు. పురుగుల మందులను స్వల్పంగా ఉపయోగించడం జరుగుతుంది. పండి కొద్దులు ధాన్యపుదుగులు ఈ గాడేలలోనికి ప్రవేశించకుండా చెయ్యడానికి ధాన్యానికి చెమ్మతగలకుండా చెయ్యడానికి కొన్ని జాగ్రత్తలు మాదిరిపద్ధతులు దీనికి కావలసిన సమకూరులను అన్ని కొన్నట్లయితే 275 రూపాయల అవుతుంది. కొన్ని విశేషాలను, మారిపనుల భాగాన్ని వ్యయంగా సమకూర్చుకుంటే 100 రూపాయలు మించకుండానే దీనిని నిర్మించుకోవచ్చు.

ఉత్తరాదిలో మంగుళూరు పెంకుల ఉత్పత్తి

మంగుళూరు ప్రాంతంలో అధికంగా ప్రత్యేకమైన ఇంకట్టి మంచి ఇళ్ళ కప్పులకు ఉపయోగించే పెంకులను తయారు చెయ్యడం చిరకాలంగా జరిగేది. ఇతర ప్రాంతాలలో దొరకే మట్టి రకాలు ఈ పెంకుల తయారికి అనుకూలమైనవి కావని భావించడం జరిగేది. అయితే ఇతర రకాల మట్టిలో కూడా నాణ్యమైన మంగుళూరు రకం పెంకుల ఉత్పత్తికి దూర్చి పంపే తగు విధానాలను రూపొందించినది. పరిశీలనగా ఈ రకం గృహ నిర్మాణ సామగ్రిని దారి ఎత్తున అన్ని ప్రాంతాలలోను తయారు చేయడానికి అవకాశం ఏర్పడింది.

(సమాచారశాఖ, భారత ప్రభుత్వం)

దేశంలో భాగంగా తమిళనాడు పురోగమనం

వెల్లూరు, అక్టోబరు 5

తమిళనాడు మొత్తం దేశంలో ఒక అంతర్భాగంగా మాత్రమే పురోగమించగలదని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నేడిక్కడ స్పష్టీకరించారు.

కరిగంలో వి ఏదేని ఒక అంగాన్ని విడదీస్తే మొత్తం శరీరం నష్టంగా వని చేయదని అల్లాగే తమిళనాడును జాతీయ ప్రవంతి నుంచి విడదీస్తే తమిళనాడు ప్రయోజనకరంగా అభివృద్ధి చెందజాలదని ఆయన అన్నారు

గాంధీజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా గత రాత్రి ఇక్కడ జరిగిన సభలో మాట్లాడుతూ ఆయన పై విషయం స్పష్టీకరించారు

విడదీయ జడిన అంగం సరిగా పని చేస్తుందన్న ఎవరైనా వ్యక్తి కాని రాజకీయ పక్షం కాని అనుకుంటే అది శేవలం భ్రమ మాత్రమే అని ఆయన హెచ్చరించారు.

ఆత్మపరిశీలన పరిస్థితి విధి పునకు దారి తీసిన పరిస్థితులను ఆయన వివరించారు. క్రమ శిక్షణ పాటించ చేయడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కఠినమైన తర్యలు తీసుకోవలసి వచ్చిందన్నారు.

20 అంశాల కార్యక్రమాన్ని తు చ. అనుసరిస్తే దేశం సౌభాగ్యవంతమవుతుందన్నారు.

పి తరుద్ధి, పరుగార, క్రమశిక్షణ, గుణగణాలకు కొమాన్ విన్నామం అయిన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు తమిళనాడులో పరిస్థితి ఎలా వున్నదని శ్రీ పాయ్ అన్నారు.

శాసనసభ్యుల తత్వశాఖల వ్యయన బృందం

పేపరు పరిశ్రమపై

న్యూఢిల్లీ, అక్టోబరు 5

పేపర్ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన ఎనిది అంశాలను పరిశీలించే దుకు పరిశ్రమ మంత్రిత్వశాఖ అంతర మంత్రిత్వ శాఖలఅధ్యయన గ్రూపును ఏర్పాటు చేసింది.

అయిదుగురు పార్లమెంటుసభ్యులు ఈ గ్రూపుకు పారిశ్రామికాభివృద్ధిశాఖలో పేపర్ పరిశ్రమ డాయింటి సెక్రటరీ ఇన్‌చార్జి శ్రీ బి. ఆర్. అరి అధ్యక్షుడుగా వుంటారు.

ఉత్పత్తి ఉత్పాదకశక్తి వినియోగం, ధరలు, స్వదేశీ మార్కెట్‌లో పేపర్ లభ్యం ఎగుమతులకు సంబంధించిన వివిధ సమస్యలను ఈ బృందం గుర్తించడంతోపాటుగా పేపరు పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరితంగా నిర్ణయాలు తీసుకొని అమలు పరుస్తుంది.

డాక్టర్లకు క్వార్టర్స్

కన్నూర్, అక్టోబరు 5

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో రు 3 కోట్ల వ్యయంతో డాక్టర్లు, నర్సులకు క్వార్టర్లను నిర్మించే ప్రాజెక్టును వచ్చే త్వరలో రూపొందించిందని కేరళ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ యన్. కె బాలకృష్ణన్ చెప్పారు.

డాక్టర్ దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ఠాపన సంస్మరణ సభలో నిర్ణయం

విజయవాడ, అక్టోబరు 5

విజయవాడ పురపాలక సంఘ మాజీ అధ్యక్షులు డాక్టర్, బంధ్యాల దక్షిణామూర్తి దశమ వార్షిక సంస్మరణ సభ రోటరీ ఆడిటోరియంలో ఆదివారం జరిగింది.

ప్రముఖ న్యాయవాదులు శ్రీ చెరుకుపల్లి పట్టాభి రామయ్య అధ్యక్షత వహించారు.

డాక్టర్ టి. వి. యన్. తులసిరావు, టి. వి. రామచంద్రరావు, కిరిపురపు కోటేశ్వరరావు, ఇనమూరి కోటేశ్వరరావు, యన్. పి. ఆర్. నిజల్, కాండ్రకృష్ణ ప్రభృతులు ప్రసంగించారు.

అధ్యక్షుల కోరికపై డాక్టర్ బంధ్యాల కంఠర్ ప్రసంగించారు.

కీర్తిశేషులు దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ఠాపన, జీవిత చరిత్ర రచన చేయవలసిందిగా కిరిపురపు కోటేశ్వరరావు సూచించగా, కాండ్రకృష్ణ బలపరచారు.

చెరుకుపల్లి పట్టాభిరామయ్యని విగ్రహ ప్రతిష్ఠాపన కమిటికి అధ్యక్షులుగా ఎన్నుకొని, కమిటిని నియమించే హక్కును సభ్యులను కోఆప్ట్ చేసుకునే అధికారము వారికి సభ వారిస్తారు,

పైడిపాటి సుబ్బారావుగుప్త అభినందన ముంతో సభ ముగిసింది.

బార్యను చంపిన భర్త లొంగుబాటు

విజయవాడ, అక్టోబరు 5

భార్య శీలాన్ని అనుమానించి కత్తితో పొడిచిన భర్త నేటి ఉదయం ఇక్కడ పోలీసులకు లొంగిపోయాడు.

పోలీసుల కథనం ప్రకారం ఆటోడ్రైవరు నగర్‌లో 30 సంవత్సరాల ఒగ్గెం కోటేశ్వరరావు తన భార్య రాజ్యలక్ష్మమను కత్తితో పొడవగా అక్కడి కక్కడే మరణించింది.

తర్వాత 5 వ పోలీసు స్టేషన్‌కు వచ్చి లొంగిపోయాడు.

భార్య, భర్తలు 8 సంవత్సరాలుగా కాపురం చేస్తున్నారు

ఇద్దరు కొడుకులూ, ఒక కుమార్తె వున్నారు.

పట్టణ నేర విభాగం దర్యాప్తు జేస్తున్నది.

చేనేత కార్మికుల సమావేశం

విజయవాడ, అక్టోబరు 5

చేనేతరంగ సమస్యలను చర్చించడానికి జూలైలో చేనేత కార్మిక సహకార సంఘాలలో పనిచేసే చేనేత కార్మికుల సమావేశం తెలంగాణలో

సహకార ఉద్యమాన్ని పటిష్ఠం చేయాలి

మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు విజ్ఞప్తి

కాకినాడ, అక్టోబరు 6

సహకార ఉద్యమాన్ని, నిర్వహణదార్ల కార్యకలాపాలను పటిష్టవంతం చేయాలని, బలహీన వర్గాలవారికి సహాయం చేయాలని సహకారశాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమంక్రింద సహకార రంగంలో సాధించిన ప్రగతిని తూనెల 28 వ తేదీన ఇక్కడ జరిగిన సహకారోద్యమ సమీక్షా సభలో ఆయన సమీక్షిస్తూ ఆయన పై విధంగా అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం పన్నకాదు రైతులు, బలహీనవర్గాల వారిని సహకార ఉద్యమంలోకి తీసుకొని వచ్చేందుకు సహకార సంఘాల శాఖల్ని సవరించింది అన్నారు. ప్రజలకు సహేతుకమైన ధరలకు నిత్యావసర వస్తువులను సరఫరా చేయడం అవసరమని చెప్పారు.

మత్స్యశాఖ మంత్రి శ్రీ డి. ముసుస్వామి మాట్లాడుతూ సహకార సంఘాలలో నిష్పాక్షపాతమైన ప్రభుత్వదృష్టిని తీసుకురావాలని ప్రజలను కోరారు. సహకార సంఘాలు విజయవంతంగా పనిచేయటానికి ప్రజలు, అధికారుల మధ్య సహకారం అవసరమని అన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ యం. వి. రామచంద్రరావు దరఖాస్తు అడుపు చేయటంలో సహకార సంఘాలు సమర్థవంతమైన పాత్రను నిర్వహించాలని అన్నారు.

సమావేశంలో మహిళా మార్కెటింగ్ అధ్యక్షురాలు, శాసనసభ్యురాలు శ్రీమతి పైడి నాగిరెడ్డి, మార్కెటింగ్ అధ్యక్షులు శ్రీ ఎస్. పార్థసారథి, అమలాపురం మహిళా మార్కెటింగ్ రైతు రైతుల్ శ్రీమతి లక్ష్మీకాంతమ్మ తదితరులు ప్రసంగించారు.

వలువురు లేఖకేంద్రులు, సహకారసంఘాల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

శ్రీమతిగాంధితో పాక్ విదేశాంగ కార్యదర్శి భేటీ

న్యూఢిల్లీ, అక్టోబరు 6

పనాల్ ప్రాజెక్టు నిర్మాణ విషయమై చర్చించడానికి వచ్చిన పాక్ విదేశాంగ కార్యదర్శి ఆగాసాహి నిన్న ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో సమావేశం జరిపారు.

ఆయనవెంట, ఢిల్లీలో పాకిస్తాన్ రాయబారిగావున్న సయీద్ సిద్దాపాసన్ ఉన్నారు.

భారత విదేశాంగ కార్యదర్శి శ్రీ జగత్ మెహతా పాకిస్తాన్‌లో భారత రాయబారి శ్రీ కె. యస్. బాజ్‌పాయీతో సమావేశంలో పాల్గొన్నారు.

సలాల్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుపై జరుగుతున్న 3 వ దఫా చర్చలు ముగింపు సందర్భంగా ఆయన శ్రీమతి గాంధీతో సమావేశం జరిపారు.

పంచాయతీరాజ్ 4వ తరగతి ఉద్యోగుల వార్షిక సభ

ఏలూరు, అక్టోబరు 5

కంటి, డెంట్ వర్కర్లకు వర్మనెంటు వర్కర్లకు వలెనే జీతం, తదితర పనుపాయాలు కలిగించాలని, పంచాయతీ సమితులను శాశ్వత స్థాయి సూచ్య చేసినప్పుడు అపెండర్లు, కంటింజెంటు వర్కర్ల నెత్తిని సమరుగుండి తొలగించకుండా వర్గీకరణ చేయాలని ప్రదేశ్ పంచాయతీరాజ్ వర్గాల తరగతి ఉద్యోగుల సంఘం పశ్చిమ గోదావరి జిల్లా వార్షిక సభ తీర్మానిస్తూ ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

శ్రీ కొల్లా లక్ష్మయ్య సమావేశాన్ని నిర్వహించారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని బలపరుస్తూనూ, డి. ఎ. పెంచినందుకు ముఖ్యమంత్రిని అభినందిస్తూనూ తీర్మానించారు.

శ్రీ కదరబాద వెంకటేశ్వరరావును గౌరవాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా సంఘానికి శ్రీయుతులు కొల్లా లక్ష్మయ్య (ఏలూరు), మంకర పరమహంసరావు (నిడదవోలు), యస్. శేషాద్రి (ఏలూరు), టి. రంగారావు (పి నిడదోలు), విద్యాసాగర్ (పిప్పాకొడేరు), కె. రామలింగ (ఏలూరు) అనేక పేర్లుగా ఎన్నుకున్నారు.

వీరుగాక మరో ఆరుగుర్ని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

144 కొత్త పరిశ్రమలకు అనుమతి

ప్రకాశంజిల్లాలో

ఒంగోలు, అక్టోబరు 5

ప్రకాశం జిల్లాలో గత నెల 18 నుండి 28 వ తేదీవరకు పరిశ్రమల ప్రోత్సాహక ఉద్యమం నిర్వహించబడింది.

బ్యాంకుల ఆర్థిక సహాయ సంస్థల ప్రతినిధులు హైదరాబాద్ పరిశ్రమల అభివృద్ధి శాఖ అధికారి కూడిన కమిటీ జిల్లాలో 144 యూనిట్లు నెలకొల్పటానికి అనుమతిని మంజూరు చేసింది.

ఈ యూనిట్లు నెలకొల్పటానికి రు. 1 3 కోట్లు అవసరం వీటిలో 1100 మందికి ఉపాధి కల్పించబడుతుంది (వి. వి.)

గొడ్డుమోతు పశువులకు చికిత్స

ఒంగోలు తాలూకాలో

ఒంగోలు, అక్టోబరు 5

గ్రామీణ అభివృద్ధి తారోత్సవాల సందర్భంగా ఎళ్లుగాభివృద్ధిశాఖవారు ఒంగోలు తాలూకాలోని అల్లూరు ఈతముక్కల, తుపరాడి గ్రామాలలో వరుసగా 2, 3, 4, తేదీలలో గొడుమోతు పశువుల చికిత్సా శిబిరాలు ఏర్పాటుచేసి ఎనిమిదిమంది పశువైద్యులు పాల్గొని 1000 పశువులకు చికిత్స చేశారు.

కమిషనర్ శ్రీ యస్. వి. రామచంద్రరావు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమములకు సన్నకారు రైతులందరు ప్రాజెక్టు అధికారి శ్రీ డి. వీరభద్రమూర్తి అల్లూరు గ్రామములో ప్రారంభోత్సవము చేశారు. ప్రాంతీయ ఎళ్లుగాభివృద్ధి శాఖాధికారి శ్రీ యస్. ఎదురకరావు ఎళ్లుగాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు.

లైవ్‌స్టాకు అధికారి శ్రీ యం. వై. యల్. నరసింహారావు ఈ శిబిరాలను ఏర్పాటు చేసి దిక్కా కార్యక్రమాలు చేపట్టారు. డా॥ టి. నాగభూషణం, డా॥ వెంకట్రామయ్య ఈ కార్యక్రమాలకు తోడ్పడ్డారు. ఒంగోలు తాలూకా పోరసంబంధి శాఖాధికారి శ్రీ ఏ. నాగేశ్వరరావు పై గ్రామములన్నిటిలో తగిన చిత్ర ప్రదర్శనములు ఏర్పాటు గావించి ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల చేయూత అవసరాలను గూర్చి వివరించారు అల్లూరులో 100 పశువులకు ఈతముక్కలలో 80 పశువులకు, తదితర తాడలో 120 పశువులకు చికిత్స జరిగింది.

కాన్సర్ చికిత్సకు కొత్తమందు

జపాన్ శాస్త్రజ్ఞులచే ఉత్పత్తి

టోకియో, అక్టోబరు 5

కాన్సర్ చికిత్సకు ప్రస్తుతం వాడుతున్న మందులకంటే మంచి మందును జపాన్ శాస్త్రజ్ఞులు కనిపెట్టినట్లు నేడిక్కడ ప్రకటించబడింది.

మందుల వాడకంలో వచ్చే కొన్ని దోషాల విషయంలోకూడా ఇది మెరుగైందని తెలుపబడింది.

టోటో కాన్సర్ సంస్థ హాస్పిటల్‌కు చెందిన డా॥ హిషిషి ఈ కొత్త మందు "ఎనాంపిసోమెసిన్ ఎ"ను గురించి జపాన్ కాన్సర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ తెలిపారు.

కాన్సర్ నిరోధక మందు 1974 సంవత్సరంలో మొదట కనుగొనబడింది. ఆ ఉత్పాత ఎలుకలమీద ప్రయోగించి పరిశీలించు చూడాలు.

ఇటీవలి కనిపెట్టబడిన ఎడ్రియామైసిన్ లాగానే కొన్ని రకాల లుకేమియా వ్యాధికి దీనిని వాడటం జరిగింది.

అయితే ఆ మందు వాడినందు వలన సంభవించే గుండె కండరాల బలహీనత కిరోజులు రాలిపోవడంలాంటి దోషాలు ఈ మందును తక్కువగావున్నాయని తెలియజేయబడింది.

సోవియట్ నిపుణులకు సత్కారం

హనోయి అక్టోబరు 6

హోచిమిన్ భౌతిక కాయాన్ని భద్రపరచి మ్యూజియం నిర్మించడంలో సహాయపడిన సోవియట్ నిపుణులను వియత్నాం గౌరవించింది.

ప్రధాని కార్యాలయంలో జరిగిన ఒక ఉత్సవంలో 186 మంది సోవియట్ నిపుణులకు వియత్నాం ప్రభుత్వ అత్యాదరిని గౌరవించారు.

తమిళనాడులో మొసళ్ల పెంపకం

మదురై, అక్టోబరు 5

తమిళనాడు అటవీశాఖ మొసళ్ల పెంపకాన్ని చేపట్టింది.

మద్రాసు, కరనైలో మొసళ్ళను పెంచడం జరుగుతున్నదని పారెస్టు శాఖ కన్సర్వేటర్ శ్రీ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు.

మొసళ్ల పెట్టే గ్రుడ్లను జాగ్రత్తగా తెచ్చి యంత్రాలలో పెట్ట పొదిగించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

మారణాయుధాల స్వాధీనం

పోర్ట్‌బ్లెయిర్, అక్టోబరు 5

ఒక విదేశీ తుపాకి, ఒక వ్యవసాయ పనిముట్టు, 17 తూటాలను జారావా జిల్లాలోని పోర్ట్‌బ్లెయిర్‌లో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కవిహత్యలతో ముడిపడ్డ బిల్లుల చెల్లింపులు

సర్కారియా కమిషన్‌ముందు ఐ.ఎ.ఎస్. అధికారి శ్రీ భాస్కర్ సాక్ష్యం

న్యూఢిల్లీ, అక్టోబరు 6

కమీషన్ పక్షపాతంగా చెల్లింపు సలుపు పనే చెల్లింపులు నిలుపుచేశామని ముఖ్యమంత్రి ఆదేశంగా సెప్టెంబరు 13 వ వ్యవసాయాల కార్యదర్శి శ్రీ పి. యస్. వేద నారాయణ ఆచారేర్లు సమావేశంలో అన్నారని శ్రీ భాస్కర్ చెప్పారు.

పదిమందుండి వ్యవసాయ మంత్రి శ్రీ దర్శనింగానికి వస్తే చెప్పిన తరువాత చెల్లింపు నిలుపుల ఉత్తర్వులు వచ్చాయని బహుశా ఆ ఉత్తర్వు తేదీ 14 9.71 అయి వుండవచ్చు నమ్మకుంటున్నానని శ్రీ భాస్కర్ అన్నారు.

12 వ తేదీకి జాయిదా

ఐ ఎ ఎస్ అధికారి వాక్యాన్ని రికార్డు అనంతరం వర్కాలియా కమిషన్ తన విచారణను ఈ నెల 12 కు జాయిదా వేసింది.

12 వ తేదీన జాఫర్ పల్లి కేసన్స్‌కు డి. ఎం. కె. మాజీ విద్యామంత్రి శ్రీ పి. ఆర్. సుబ్రమణియన్ హాజరు చేసిన అనుచిత ప్రయోజనాల పై విచారణ జరుగుతుంది. ఈ పల్లి కేసన్స్‌తో శ్రీ దర్శనింగానికి సంబంధం వున్నది. 13 వ తేదీన విచారణ వుండదు 14 వ తేదీన దయ్యాన్ని జనవరి అధికారులు విచారిస్తుంది.

షెడ్యూలు జాతులకు త్వరలో 50 శాతం అడవి భూములు అప్పగింత

కేరళ లో

తిరువనంతపురం, అక్టోబరు 5

కేరళ ప్రభుత్వేతర అడవుల నిర్వహణలకు ప్రభుత్వం చేసిన సవరణల సమర్థించి పంపిణీకి అర్హంగావున్న 50 శాతం ప్రభుత్వేతర అడవి భూములను షెడ్యూలు జాతుల సభ్యులకు అప్పగిస్తారు.

ప్రభుత్వ స్వాధీనంలోవున్న ప్రభుత్వేతర అడవి ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాల సభ్యులకు ప్రాధాన్యత యివ్వనున్నారు.

మిగిలిన ప్రాంతాలలో 20 శాతాన్ని షెడ్యూలు కులాల సభ్యులకు పంపిణీ చేయడానికి రిజర్వు చేస్తారు. వ్యవసాయ దారులకు 15 శాతం, వ్యవసాయ కార్మికులకు 20 శాతం, 18 30 సంవత్సరాల మధ్య వయస్సున్న నిరుద్యోగ యువకులకు 10 శాతం, ఎముకేతర అడవుల్లో పనిచేసే తీసివేసే వ్యవసాయ కార్మికులకు వ్యవసాయం చేయడానికి అంగీకరించినట్లయితే వారికి 35 శాతం పంపిణీ చేస్తారు.

మద్యం తయారీ కేంద్రం పట్టివేత

హైదరాబాద్, అక్టోబరు 6

దేశంలో వివిధ రకాల పేర్లతో విరివిగా మద్యం అమ్ముడవుతూ వుంది. అటువంటి మద్యాన్ని ఉత్పత్తి చేసే కేంద్రం గత వారం ఇక్కడ పేలుగురికి పట్టబడింది.

మద్యాన్ని ఉత్పత్తిచేసే కేంద్రానికి చెందిన యజమాని వ్యక్తులను కస్టడీకి తీసుకున్నారు.

రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ ఎన్‌ఫోర్స్‌మెంటు విభాగం డైరెక్టర్ శ్రీ పి. రంగయ్య నేడు సమావారి విలేకరులకు పై విషయం తెలుపుతూ వగారంలోని మద్యశాఖలలో పని చేసే వారికి యీ వ్యాపారంతో సంబంధం వుందని చెప్పినారు.

సంతృప్తికరమైన వరి దిగుబడి

శ్రీ జగ్‌జీవన్‌రాం ఆశాభావం

న్యూఢిల్లీ, అక్టోబరు 6

ఈ సంవత్సరం వరి ఉత్పత్తి గత సంవత్సరంకంటే కొద్దిగా తగ్గవచ్చుననీ, సంతృప్తికరంగానే వుంటుందనీ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ నేడు తెలిపారు.

కరవుకి కొన్ని ప్రాంతాల్లో ధాన్యపోకరణ ధర, మధ్యస్థ ధర కంటే కొంచెం హెచ్చు తగ్గులుగా వుంటుందని ఆయన విన్నవించారు అరిండియా రేడియో వార్తలైతే కార్యక్రమంలో చెప్పారు

ఈ సంవత్సరం వరి ఉత్పత్తిలో కొంత తగ్గుదల కనిపించినప్పటికీ ఖరీఫ్ సీజన్ సంబంధి గత సంవత్సరం మాదిరిగానే ఉండవచ్చునన్నారు

రైతులు ధాన్య సేకరణ ధరకు ఏ విత్తనము ఇచ్చినప్పటికీ ప్రభుత్వం కొనడానికి సిద్ధంగా వుందన్న విషయాన్ని ఆయన పునరుద్ఘాటించారు

దక్షిణ ప్రాంతాన్ని ఒకే ఆహార మండలంగా రూపొందించడంలోగల ఉద్దేశ్యాన్ని ఆయన వివరిస్తూ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడులమధ్య వరి ధాన్యాన్ని అంక్షలు లేకుండా తరలించడానికి మాత్రమే నని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లోని మిల్లర్లను రైతులకు మార్కెట్ వుంటుంది.

ఆంధ్రలో మేలు రకం వరి ధాన్యం తమిళనాడు ప్రజలు పొందడానికి అవకాశం ఉంటుంది.

దక్షిణ ఆహార మండలాన్ని ఏర్పాటు చేయడంవల్లగాని, ఉత్తర ఆహార మండలాన్ని విస్తృత పరిచినందువల్ల ధరలు పెరుగుతాయని తలంచడం లేదు పెరిగినా, అవి ప్రభుత్వ చౌకదిరోలలోవున్న ధరల కంటే అధికంగా వుండవని శ్రీ జగ్‌జీవన్ రామ్ అన్నారు. అలా పెరిగి నట్లయితే రైతులు కూడా కొద్దిగా అధికంగా ధాన్య సేకరణ ధర పొందుతారు

ఆంధ్ర ప్రదేశ్‌లాంటి రాష్ట్రాల్లో ప్రభుత్వ మద్దతు ధరకే కొనుగోలుచేస్తున్నామని, కొన్ని ప్రదేశాల్లో ధాన్యసేకరణ ధర కంటేకూడా తక్కువగా ధరలు ఉన్నట్లు రిపోర్టులు అందాయన్నారు. అందువల్ల దక్షిణ ఆహారమండలం ఏర్పాటు చేసినందు వల్లనున్నవిలాలేమీ ఉండవని మంత్రి పేర్కొన్నారు.

ఎస్.ఎస్.ఎల్.సి. తప్పిన మహిళలకు శిక్షణా కోర్సు

న్యూఢిల్లీ, అక్టోబరు 5

యస్. యస్ యల్. సి తప్పిన మహిళలకు తొడ్పడే విధిత్తం కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ ఎదురాటు వుండే శిక్షణా కోర్సును ప్రారంభించింది మాధ్యమిక పాఠశాల పరీక్షలకు సంబంధించి ప్రస్తుతం వున్న రెండు సంవత్సరాల శిక్షణా కోర్సుగా అదనంగా ఈ కోర్సు ప్రారంభించబడింది.

సెప్టెంబరులో 6 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 5

ప్రధానమైన ఉక్కు ప్యాక్టరీలో 1976 సెప్టెంబర్ నెలలో అమ్మకానికి సిద్ధంగా వున్న ఉక్కు 5,73,100 టన్నుల ఉత్పత్తి అయింది.

ఈ కాలానికి నిర్ణయించబడిన లక్ష్యం 5 17,300 టన్నులు.

1975 సెప్టెంబర్ ఉత్పత్తి కన్న 1976 సెప్టెంబర్‌లో జరిగిన ఉత్పత్తి 18 4 శాతం అధికం అంటే 1975 సెప్టెంబర్‌లో 4,84 000 టన్నులే ఉత్పత్తి అయిందని అధికార ప్రకటనలో తెలపబడింది.

1976-77 మొదటి నెలలో అమ్మకానికి సిద్ధంగా వున్న ఉక్కు ఉత్పత్తి లక్ష్యం 30 37,000 టన్నులకు మించి 33,11,000 టన్నుల ఉత్పత్తి జరిగింది. అలాగే అదే కాలంలో ఉక్కు దిమ్మల ఉత్పత్తి లక్ష్యం 33,75,000 టన్నులకాగా 29 75,000 టన్నుల ఉత్పత్తి జరిగింది.

1976 సెప్టెంబర్ నెలలో టిస్కోమినహా అన్ని ఉక్కు ఫ్యాక్టరీలు లక్ష్యానికి మించి ఉక్కు ఉత్పత్తి చేశాయని ఆ ప్రకటనలో తెలపబడింది.

వివరించబడినట్లుగా దుర్గాపూర్ 121 శాతం, దుర్గాపూర్ 119 శాతం, బొకారో 117 7 శాతం, అల్లాయ్ ఉక్కు ఫ్యాక్టరీ 125 శాతం, భిలాయ్ 110 5 శాతం, ఇస్కో 102 5 శాతం, టిస్కో 99 6 శాతం ఉత్పత్తి చేశాయి.

భారత్ - కెనడాల సహకారం

వాణిజ్య ప్రతినిధివర్గ పరిశీలన

అట్టావా, అక్టోబరు 5

ప్రస్తుతం కెనడాలో పర్యటిస్తున్న భారత ప్రతినిధివర్గం ద్విపక్ష వాణిజ్య అభివృద్ధికి, రెండు దేశాల సంయుక్త సంస్థను ఏర్పాటుకుగల గణనీయమైన అవకాశాలను కనుగొన్నది.

భారత విదేశ వాణిజ్య మండలి భారత - కెనడా గ్రూపు ఏర్పాటుచేసిన ఈ పర్యటనలో ప్రతినిధివర్గం ఇన్ఫర్మేషన్ అట్టావా, మాంట్రియల్, హాలిఫాక్స్ టొరంటో, ఎడ్మాంటన్ పర్యటన జరిపింది. అక్టోబరు 10 వ భారత దేశం తిరిగి వచ్చే లోపల మరికొన్ని ప్రాంతాలు పర్యటన జరుపుతారు.

ఈ ప్రతినిధివర్గంలో ప్రముఖ భారత సంస్థల సీనియర్ కార్యనిర్వాహకులు కూడా వున్నారు.

కెనడాకు ఎగుమతి చేసే వరకులలో మోటారు కారు, రైల్వే విడి భాగాలు, టోయంత్రాలు గుర్తించబడ్డాయి. భారతదేశంలో ప్రదర్శ పాదరసాలు దిగుమతిచేసుకునే పూమ్రగ్రి, కెనడాలో ద్రవరూపంలో వుండే గ్యాస్ కర్మాగారం వంటి సంస్థలలో ఏర్పాటుకు గుర్తించబడ్డాయి.

ఇందుకు, ఇతర విషయాలకు సంబంధించిన వాణిజ్య సంప్రదింపులు కూడా పూర్తి అయ్యాయి.

ఇక్కడ వున్న భారత అధికారులు కెనడా ప్రభుత్వ వివిధ శాఖల అధికారులతోను, వాణిజ్య మండలి, బ్యాంకింగ్ సంస్థల, పారిశ్రామిక వేత్తల, దిగుమతి దారులు ఇతర వాణిజ్యవేత్తలతోను భారత ప్రతినిధి వర్గం కలుసుకొని చర్చించేందుకు సమావేశాలు ఏర్పాటు చేశాడు.

భారతదేశ పారిశ్రామిక శక్తిని గుర్తించి తగినంత సహకారం సేకరించడానికి, మరింత వాణిజ్య సహకారానికి గల అవకాశాలను పరిశీలించడానికి కెనడానుండి ఒక ప్రతినిధివర్గం భారత్ రానున్నది

సభలు-సమావేశాలు

అమ్మకాలూకా కమ్యూనిస్టు పార్టీ సమావేశం తూనెల 8 వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుండి అమ్మం మార్కెట్ భవన్‌లో జరుగుతుంది.

* * *

తణుకు తాలూకా పంచాయతీ వర్కర్స్ యూనియన్ కౌన్సిల్ సమావేశం తణుకు మున్సిపల్లి వారి పనంలో తూనెల 10 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది.

లోకల్‌ఫండ్‌శాఖ అకౌంట్ల సర్వీసు నుండి విభజన

హైదరాబాదు, అక్టోబరు 6

లోకల్‌ఫండ్ అకౌంట్సు శాఖను, ప్రజల పరిధిలో నర్వీసునుండి వేరుపరచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయాన్ని ఆర్థికశాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి తెలిపారు లోకల్‌ఫండ్ అకౌంట్లను తనిఖీచేసే అధికారి ఆ శాఖకు సరాసరి బాధ్యతగా వుంటారని ఆయన తెలిపారు.

అనేక ప్రతినిధివర్గాల కోరికపై తుదకు గైకొన్నట్లు ఆయన చెప్పారు

లోకల్ నిధిశాఖలో నాలుగేళ్ల 1975.76 సంవత్సరంలో రు. 503 99 కోట్లు జరిగాయి అంతకుముందు 1961 62 సంవత్సరాన్ని పరిశీలిస్తే రు. 43 30 కోట్లు మాత్రమే ఉన్నాయి లోకల్‌ఫండ్లు తనిఖీచేసే అధికారి అధీనంలో 1600 మంది సిబ్బంది ఉంటారు.

అందువల్ల ఈ శాఖను విభజించాలని నిర్ణయించినట్లు శ్రీ రంగారెడ్డి తెలియజేశారు.

వైద్యవిద్యనిర్వహణ విభజన

కర్నూలు, అక్టోబరు 6

వైద్య విద్యపైన వైద్య కళాశాలల అభివృద్ధి కొరకు ఎక్కువగా శ్రద్ధ వహించడానికి వీలుగా వైద్య విద్యను వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి వేరువేరుగావున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు విన్న ఇక్కడి తెలియజేశారు.

గత సంవత్సరం మాదిరిగానే ఆర్థికపై వైద్య కళాశాల విద్యార్థులు గిరిజన ప్రాంతాలకెళ్ళి పనిచేసే కార్యక్రమం కొనసాగుతుంది. వైద్య కళాశాలలకు సంబంధించిన వైద్య విశ్వవిద్యాలయాలకూడా గిరిజన ప్రాంతాల్లో సర్వీసుస్తారని శ్రీ రాజమల్లు చెప్పారు.

ఇటీవల చేపట్టిన జనాభా నియంత్రణ ముమ్మర కార్యక్రమానికి సహకరించండి. వైద్య విద్యార్థులందరూ ప్రోత్సాహం కల్పించినట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యం పూర్తి కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఆదర్శ ఉపాధ్యాయుని మృతి

తెనాలి తాలూకాలో

తెనాలి, అక్టోబరు 6

తెనాలి తాలూకా గోవాడి గ్రామంలోని ప్రముఖ విద్యావేత్తలు ఉభయ భాషా ప్రవీణ శ్రీ ఉప్పల కోటయ్య బుధవారం మరణించారు.

ఆయన వయస్సు 70 సంవత్సరాలు. భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక్కడు కుమారుడున్నారు.

40 సంవత్సరాల క్రితం ఆదర్శ ఉపాధ్యాయులుగా పనిచేశారు. ఆయన పేర విద్యార్థులకు ప్రతి సంవత్సరం బహుమతులు యివ్వాలని యీనెల 2 వ గోవాడలో జరిగిన సంస్మరణ సభ నిర్ణయించింది. ఇందుకు స్థానికులని సంప్రదిస్తున్నట్లు, యిందుకు తొడ్పడాలని శ్రీ కుమ్మం వెంకటరత్నం కోరారు.

1982 కు మరో 45 కొత్త పేపర్ ప్రాజెక్టులు

శ్రీనగర్, అక్టోబరు 6

1981.82 నాటికి దేశంలో పనిచేస్తున్న ప్రాంతాల్లో కాగితం కాగితంగుజ్జు న్యూస్ ప్రింటు ఉత్పత్తిచేసే 45 కొత్త ప్రాజెక్టులు నెలకొల్పబడతాయి

ఈవిషయంపైన్న ఇక్కడజరిగిన కాగితం, కాగితంగుజ్జు, అనుబంధ పరిశ్రమల అభివృద్ధి మండలి సమావేశంలో తెలియచేయబడింది

ఏర్పాటు కాబోవు ఈ ప్రాజెక్టులు సంవత్సరానికి దాదాపు 8 లక్షల 82 వేల టన్నుల ఉత్పత్తిని కలిగి వుంటాయని సమావేశంలో ప్రదేశ పెట్టబడిన అధికార పత్రంలో తెలుపబడింది

అబ్దుల్లా ప్రసంగం

జమ్మూ - కాశ్మీర్‌లో పారిశ్రామిక రంగాన్ని పునర్నిర్మాణ చేయడం, ప్రస్తుతమున్న పరిశ్రమలను అధునీకరణ చేయడం కాశ్మీర్ ప్రభుత్వం విధాన నిర్ణయంగా తీసుకొంటుందని ఏ మాత్రేశాన్ని ప్రకటిస్తూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లా తెలియచేశారు.

రాష్ట్ర ఆర్థికవ్యవస్థ మెరుగుదల, పరిశ్రమల అభివృద్ధి అత్యవసరంగాను, మొత్తం అభివృద్ధిలో ఒక భాగంగాను భావిస్తున్నామని ఆయన అన్నారు.

ప్రభుత్వం తీసుకొన్న తర్కల మూలకంగా పారిశ్రామిక రంగంలో కొంతమేరకు అభివృద్ధి జరిగిందని అన్నారు

దాదాపు 30 కోట్ల పెట్టుబడుతో నిర్మించబడుతున్న ప్రాజెక్టుల నిర్మాణంలో పుట్టాయిల్, సీటిలో సిమెంటు, ఉక్కు పరిశ్రమలు, సిల్క్ వర్మిశర్, న్యూఇర్లు, రసాయనాలు, సింథటిక్ డిటర్జెంట్లు, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు ఉన్నాయని ఆయన తెలిపారు.

దశలవారీగా సివిల్ ఇంజనీరింగు డిప్లొమా హోల్డర్ల భర్తీ

హైదరాబాదు, అక్టోబరు 6

రాష్ట్రంలోని సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా హోల్డర్లందరికి దశలవారీగాలాగు పనే అనున సంవత్సరం ప్రాతిపదికపై తీసుకోవడం జరుగుతుందని నేడు ఇక్కడ పత్రికాలవారితో ఇరిగేషన్ మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు చెప్పారు. కాగా పుత్రీక్షలైన సివిల్ ఇంజనీర్లతోపాటు సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా హోల్డర్లందరికీ ఉద్యోగావకాశాలిస్తామని మంత్రి చెప్పారు.

రాష్ట్రం తలపెట్టిన బృహత్ ఇరిగేషన్ పథకానికి పెద్ద సంఖ్యలో సివిల్ ఇంజనీర్లు అవసరం అని ఆయనన్నారు. ఇటీవలి కాలంలో విద్యుద్ధర్గులైన వేలమంది సివిల్ ఇంజనీర్లను భర్తీచేయడమైనదని అన్నారు.

విద్యుద్ధర్గులైన మెకానికల్ ఇంజనీర్లకు ఉద్యోగమివ్వడంకు వీలుగా ఖాళీగా సివిల్ ఇంజనీరింగ్‌లో మూడు నెలల శిక్షణ విధానాన్ని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఆయా యూనివర్సిటీలకు ఆదేశించడమైనదని ఆయనన్నారు.

రజికులకు ఇస్త్రీపెట్టెల పంపిణీ

కాకినాడ, అక్టోబరు 5

కాకినాడ తాలూకా ఉందూరు, మారంగ్ గ్రామాలలోని రజక సహకార సంఘాల సభ్యుల్లో 18 మందికి ఒక్కొక్కటి రు. 350 విలువగల ఇస్త్రీ పెట్టెలను, ఇతర ఇస్త్రీ పరికరాలను సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ఇటీవల పంపిణీచేశారు. ఇతర వెనుకబడిన తరగతుల సంక్షేమ సహకార శాఖ తాలిని మంజూరు చేసింది.

వర్షపుల సంఘం ఎన్నికలు

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు నర్సుల అసోసియేషన్ సర్వసభ్యసమావేశం శ్రీ ఎ. వీరయ్య అధ్యక్షతన ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఇటీవల జరిగింది.

రాష్ట్రంలో నర్సింగ్ స్టాఫ్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరంగా చర్చించి తత్సంబంధ కార్య నిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నారు.

ప్రెసిడెంటుగా శ్రీమతి డి. యస్. రామారావు (విశాఖపట్నం), వైస్ ప్రెసిడెంటుగా శ్రీమతి ఆర్. విజయకుమారి (కర్నూలు), జనరల్ సెక్రటరీగా శ్రీ టి. కనకదాసు (విజయనగరం), కోశాధికారి శ్రీ యం. యస్. కృష్ణమూర్తి (కాకినాడ)లు ఎన్నుకోబడ్డారు. మరో ఆరుగురిని కార్యవర్గానికి ఎన్నుకున్నారు.

కొల్లూరు గ్రామంలో కుటుంబనియంత్రణ శిబిరం

తెనాలి, అక్టోబరు 5

ఇక్కడకు 10 మైళ్ళ దూరంలోగల కొల్లూరు గ్రామంలో కుటుంబ నియంత్రణ శిబిరానికి తెనాలి పట్టణ శెట్టి శ్రీ పాలి మహేశ్ గత నెల 27 వ ప్రారంభోత్సవం చేశారు. యీ సందర్భంగా జరిగిన సభకు గ్రామ సర్పంచ్ శ్రీ కె. అదినారాయణ మూర్తి అధ్యక్షత వహించారు.

గుంటూరుజిల్లాలో సుమారు 5 లక్షల మంది కుటుంబ నియంత్రణ చికిత్సను అక్కడ్లైసరాయన్నారని, గత 10 రోజులలోను 2,000 మందికి స్టెరిలైజేషన్ చేయబడిందని ఇప్పటికి జిల్లాలో 35 శాతం జరిగాయనీ చికిత్స చేయించుకున్నవారి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీ జి. సోమసుందరం తెలియజేశారు వైద్యశాఖ అసిస్టెంటుడైరెక్టరు శ్రీ పి. మహాంతి తదితరులు మాట్లాడారు.

ఈశిబిరంలో కనీసం 200 మందికి శస్త్రచికిత్స చేయబడుతుందని డాక్టరు యల్. గోపాలరెడ్డి తెలియజేశారు బ్లాకు డెవలెప్‌మెంటుఆఫీసరు శ్రీ కె. లక్ష్మణరావు వందన సమర్పణ చేశారు. (వి. వి.)

సెనెట్స్‌లో విద్యార్థుల ప్రాతినిధ్యం

మద్రాసు, అక్టోబరు 5

యూనివర్సిటీ సెనెట్స్‌లో విద్యార్థులకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని మద్రాసు ఇంజనీరింగ్ కాలేజీ యూనియన్ వైస్ ప్రెసిడెంటు శ్రీ షణ్ముగం కోరారు.

విద్యార్థుల సమస్యలు విద్యార్థులకు మాత్రమే బాగా తెలుసు కాబట్టి సెనెట్స్‌లో వారికి ప్రాతినిధ్యం కల్పించడంవల్ల ప్రయోజనం వుంటుందని యూనియన్ సమావేశం ముగిశాక సమాచార విలేకరితో ఆ



రేడియో

శుక్రవారం - అక్టోబరు 8
శ 1898 .. ఆశ్వీయుజ 16

హైదరాబాద్ (ఎ)

6.00 వందేమాతరం; 6.10 భక్తిరంజని; 6.55 వార్తలు; 7.15 గాంధీ మార్గం; 7.30 చిత్రసీమ; 8.25 వంశీయ వార్తలు; 8.30 కర్ణాటక సంగీతం. 9.00 ప్రసార సమాప్తి

12.05 కర్ణాటక సంగీతం; 12.20 హిందీ పాటలు; 1.00 చిత్రసీమ; 2.10 ప్రసార సమాప్తి.

5.30 సంగీత శిక్షణ (విజయవాడ నుండి); 5.45 కర్ణాటక సంగీతం; 7.15 గ్రామస్థుల రేడియోగోష్ఠి. 7.45 ఈనాటి విషయం; 8.00 మీకు కోరిన పాటలు; హిందీ సినిమా పాటలు; 8.30 స్వరమాలిక. 9.30 దక్షిణ భారత సంగీతపథ - పురాణం సుబ్రహ్మణ్యశాస్త్రి - గానం; 10.30 వాతావరణ మారుత, ప్రసార సమాప్తి

విజయవాడ

6.00 వందేమాతరం. 6.15 భక్తి రంజని; 7.15 గాంధీ మార్గం; 7.30 చైతన్యరథం; 7.40 సాహిత్య సుధ 7.45 చిత్రతరంగిణి. 8.25 వంశీయ వార్తలు; 8.30 వెలిశి సుబ్బారావు - వేణువు 9.00 ప్రసార సమాప్తి.

11.45 చిత్రతరంగిణి. 12.05 వెలిశి సుబ్బారావు - వేణువు; 1.00 చిత్రతరంగిణి 1.30 తరుణీమణులు - మా విశేష - అరి. వసుంధరాదేవి శ్రావణి విలకమర్తి సీతా మహాలక్ష్మి కథ; 2.10 చిత్రతరంగిణి 2.30 ప్రసార సమాప్తి.

5.30 సంగీత శిక్షణ (వీడియోలక్షు); 5.45 టి సూర్యకుమారి - గానం; 6.30 యువవాణి 7.00 మార్కెట్ దరలు; 7.15 వంటవేమలు టి ఎ జానకిరావుతో గోష్ఠి 7.45 హైదరాబాదీ వలె; 8.00 పల్లెసీమలలో ఆకాశవాణి 8.15 పాట్లు - పాటలు; 9.15 స్వాద్ లైట్; 9.30 దక్షిణ భారత సంగీత పథ - పురాణం సుబ్రహ్మణ్యశాస్త్రి గానం; 10.30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

405.4 మీ. 740 కి. హెం.)

(ప్రసారము - I

6.00 వందే మాతరం. సుప్రభాతం 6.05 భక్తిరంజని; 7.3 సుందరవంగీతం అర్ కె సూర్యనారాయణ - వీణ; 7.45 మధురిమ

(ప్రసారం-II

12.05 చదువుకుందాం; 1.05 భాగ్ అబుల్ కరీంఖాన్ - గానం

(I,II. ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె).

(ప్రసారము - III

5.45 వాద్యగోష్ఠి; 6.50 ఉషఃకాంతులు 7.00 మార్కెట్ దరలు, వాతావరణం; 8.00 యువవాణి; 8.15 చిత్ర గీతాలు. హిందీ సినిమా పాటలు; 8.30 స్వరమాలిక. 9.30 దక్షిణ భారత సంగీతపథ - పురాణం సుబ్రహ్మణ్యశాస్త్రి - గానం; 10.30 వాతావరణ మారుత, ప్రసార సమాప్తి

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె

కడప

857.1 మీ. 84. కి. హెం.)

(ప్రసారము)

6.00 వందేమాతరం మ ప్రభాతం 6.10 భక్తిరంజని 7.30 కర్ణాటక సంగీతం ఎన్. అణ్ణామలై వాయులిన్ - గానం; 8.30 చిత్రమంజరి - ఆనంద విజయం కొడవటిగంటి అత్యుత్తమ కథల్లో ఒకటి. ఎరం నాదకాదు అకెలిది, పోగ్గాడు, మహాకవి క్షేత్రయ్య కృష్ణవేణి.

(ప్రసారం - II

12.05 సంగీత సామ్రాజ్యం - ఎన్ అణ్ణామలై వాయులిన్ - గానం; 1.00 చిత్రహారం - అదృష్టవంతులు, అందం కొనం వందెం ప్రేమబంధం జేజమ్మ జ్యోతి, వసంతసేన, రాముడు - భీముడు.

(ప్రసారం - III

5.45 చిత్రమాల - అలిరాజా వి బెంగాలు నుండి; 6.50 రాయలసీమ పరిజ్ఞాన 8.00 ఇంద్ర ధనుస్సు - అమాయకురాలు, హారతి జీవితక్రమం; వేములవాడ భీమకవి, మానవుడు దానవుడు. మంచి కుటుంబం, అందులేని కత, ఎరిపర్తన; 9.30 దక్షిణ భారత సంగీత పథ - పురాణం సుబ్రహ్మణ్యశాస్త్రి - గానం.

మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె

మార్కెట్ దరలు

విజయవాడ అక్టోబరు 3

విజయవాడ అసెంబ్లీ మార్కెటింగ్ రైతుల వేరు అందజేసిన 5-10-76 నాటి బోకు కరలు క్వింటాల్ వరకు వంటి అమ్మబడినవి, వస్తువులు మినహా)

ధాన్యం

	మచూరి	అక్కుమ్
విజయవాడ	100-00	85-00

బియ్యం

విజయవాడ	170-00	155-00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	148 00	200-00
నాగమండ్రి	140-00	2 0 0 1
గుంటూరు	14 00	190 00
	పెసలు	శనగలు
విజయవాడ	118 00	145 10
నాగమండ్రి	130 00	—
గుంటూరు	11 .00	118-00

వేరుశెనగ

	పప్పు	కాయ
విజయవాడ	—	890-00

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	198.50	187-0
కాదివలి గూడెం	168 00	120-00

ధనియాలు

విజయవాడ	600-00

పసుపు

	కొమ్ములు	దుంపలు
తుగ్గిరాల	—	—

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	500-00	350 00

ప్రత్తి

	పొంగు	లక్ష్మి
ఆదోని	—	—

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	410 00	350-00

కొబ్బరికాయలు

	(1000) కొబ్బరి	పాతవి
విజయవాడ	650-00	750 00
పాలకొల్లు	60 00	700-00

బంగారం - వెండి

బంగారం (టాంటర్డ్ 10 గ్రాముల	668. 0
వెండి స్టాండర్డ్ (కిలో)	1197.00

విజయవాడ డివిజన్: పదేళ్ళ అభివృద్ధి

దక్షిణాది రైలు మార్గాలకు విజయవాడ సంధ్యాద్వారం వంటిది. ఢిల్లీ - మద్రాసు, కలకత్తా - మద్రాసు ప్రధాన రైలుమార్గాలు ఈ డివిజన్ గుండా వెళ్ళాయి. దక్షిణమధ్య రైల్వే మండలం ఆవిర్భవించి పదేళ్ళు అయింది. ఉత్తర దక్షిణభారతదేశాలమధ్య రైలుబాణాల అభివృద్ధి చెందటానికి, త్వరితంగా పాగడానికి ఈ రైల్వే కీలకపాత్ర నిర్వహించింది.

బాలేరు - గూడూరు మధ్య 400 కి.మీ. మీటర్ మేరకు అంతర్మార్గం నిర్మాణాన్ని పూర్తి చేయడం గోదావరిపై రామమండ్రి వద్ద అనియాలోలా పొడవైన రైలు రోడ్డు వంతెనను నిర్మించడం ఈ రైల్వే సాధించిన విజయాలలో అత్యంత ప్రధానమైనవని చెప్పవచ్చును. విజయవాడ - మద్రాసు రైలు

శ్రీ ఎమ్. ఎ. చెలయన్
(డివిజనల్ సూపరింటెండెంట్)

మార్గం విద్యుదీకరణ కూడా చురుకుగా సాగిపోతున్నది.

ఈ డివిజన్‌లో దిన దినాభివృద్ధి చెందుతున్న పంటల రవాణాను తట్టుకోవడానికి విజయవాడ నిడదవోలు రామమండ్రి కృష్ణ కెనాల్ వద్ద గూడ్సు యార్డులను విస్తృత పరచి పునర్నిర్మించడం జరిగింది. చిత్రగుంటలో కొత్త మార్షలింగు యార్డును నిర్మించడం జరిగింది. 1966 67 లో ఈ డివిజన్‌కు వచ్చిన రోజుల్లో వారి వ్యాగన్ల సరాసరి సంఖ్య 1349 కాగా ఇప్పుడిది 2400 వాగన్ల స్థాయికి పెరిగింది. వ్రాడీ గేజిపై నిలువు ఉన్న - కిలోమీటర్ల సరాసరి 40 శాతం. మీటరుగేజ్ పై 30 శాతం పెరిగింది. ఈ డివిజన్ ఏర్పాటైనప్పుడు దీని ఆదాయం 13 30 కోట్లు మాత్రంగా ఇప్పుడది 40 కోట్లకు పెరిగింది

ఎక్స్‌ప్రెస్ రైళ్ళ సంఖ్య 20 మాత్రమే కాగా ఇప్పుడు మొత్తం 34 ఎక్స్‌ప్రెస్‌లు నడుస్తున్నాయి

గోల్కొండ కృష్ణా, గోదావరి, తిరుమల తిరుపతి, అమరావతి ఎక్స్‌ప్రెస్‌లు వీటిలో ప్రధానమైనవి.

ప్రయాణికుల సరుకుల ఆదాయం రెండున్నర రెట్లు పెరిగింది. విజయవాడ, భీమవరం, నర్సాపురం, చుట్టూరుపల్లం, విజయవాడలో ప్యాసింజరు రైళ్ళలో మార్పులు జరిగాయి. గోల్కొండ, కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లను గుంటూరు వరకు, గుంటూరు - నంద్యాల పాసింజరును గ్రాండ్ ట్రంక్ వరకు పొడిగించడం జరిగింది. ముఖ్యమైన రైళ్ళకు డీలక్స్ సౌకర్యాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణీకులకు ఇతోధికంగా సౌకర్యాలు కల్పించడం జరిగింది

విజయవాడ సేవన్ అనుసంధాన కార్యక్రమం చురుకుగా సాగుతున్నది. పిన్నలింగంలో రూరలైజ్ ఇంజిన్ లాకింగ్ విధానం ఏర్పాటు చేసిన ఫలితంగా పిన్నలింగు వద్దకు అడుగిడితే, రైళ్ళ ప్రయాణాలు త్వరితంగా జరగడానికి దోహదం కలిగింది. విజయవాడ సేవన్‌లో సరాసరి రోజుకు సంవత్సరంలో ప్లాట్ ఫారాన్ని ఏర్పాటు చేయడం రైళ్ళరాకపోకలను తెలపడానికి టెలిటెక్స్ ఏర్పాట్లు ఆధునికీకరణ కృషిలో భాగంగా అమలు జరిగాయి.

పిల్లందికీ వారి కుటుంబాలకు వైద్య సౌకర్యాలను అభివృద్ధి పరచడం పంక్షేమ కృషిలో ప్రధాన స్థానాన్ని ఆక్రమిస్తున్నది విజయవాడ రైల్వే ఆస్పత్రిలో పడకల సంఖ్యను 164 కు పెంచడం జరిగింది. 1970 లో ఇంటెన్సివ్ కేర్ యూనిట్ కూడా ఏర్పాటైంది. కుటుంబనియంత్రణ కార్యక్రమం పట్ల కూడా ఈ డివిజన్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది. విజయవాడ రైల్వే ఆస్పత్రిలో ఏటా 10.0 పైగా జేవను జరుగుతున్నాయి. ఈ విషయంలో 1974.75 లో ఈ డివిజన్‌ను భారతీయ రైల్వేలలో అత్యుత్తమ డివిజన్‌గా నిర్ణయించడం జరిగింది.

ఈ నెల రెండవ తేదీనుండి విజయవాడ, హజరత్ నిజాముద్దీన్ "ఢిల్లీ"ల మధ్య ప్రవేశపెట్టిన ఎక్స్‌ప్రెస్ రైలు ఢిల్లీ వెళ్ళగోరే ఈ ప్రాంతీయులకు అధిక సౌకర్యకరంగా వుంటుంది

కేరళలో పెద్దఎత్తున చిన్నతరహా ఇరిగేషన్ పథకాలు

తిరువనంతపురం, అక్టోబరు 5

కేరళలో గ్రామీణ ప్రాంతాలలో అనేక చిన్నతరహా ఇరిగేషన్ పథకాలు చేపట్టబడ్డాయి. గాంధీ జయంతి గ్రామీణ అభివృద్ధి వారోత్సవం సందర్భంగా చేపట్టబడిన ఈ పథకాలను పూర్తి చేసేందుకు ఈ పథకాల వల్ల ప్రయోజనంపొందే ప్రజలు శ్రమదానం చేస్తారు.

వివిధ పంచాయతీలలో రు. 2 35 కోట్ల అంచనాతో 730 మైనర్ ఇరిగేషన్ పనులు ఈ సంవత్సరం ప్రారంభించబడినాయి

ఈ పథకాల అమలు వల్ల అదనంగా 2 500 హెక్టార్లకు ఇరిగేషన్ సౌకర్యాలు కలిగిస్తాయి మరో 10 వేల హెక్టార్లకు ప్రస్తుతమున్న ఇరిగేషన్ సౌకర్యాలను పటిష్టపరచడం చేస్తాయి.

రేడియో విడుదల!

ఉదయం గం. 9-45. నిలఆటలో





మోడల్ ప్రొడక్షన్స్
సుప్రభాతం
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం
కె.యస్.ప్రకాశరావు
నిర్మాత
కె.కృష్ణమోహనరావు

సీడెడ్ రమణమూవీస్, గుంతకల్ నైజాం-శ్రీ నేషనల్ ఆర్టుపిక్చర్సు.

అంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లి పాలపాడి కర్మాగారము

టెండరు నోటీసు

నం 22115/ 4/76 తి 4 10 76.

సుమారు 125 టాన్ పీపాలు 20 లీటర్లు పట్టునవి) కొనుగోలు చేయుటకు సీలు చేయబడిన టెండరు కోరబడుచున్నవి టెండరు ఫారములు కావలసినవారు "జనరల్ మేనేజరు, మిల్కు ప్రొడక్ట్సు ఫ్యాక్టరీ విజయవాడ వారి కార్యాలయములో 5 20 వెలిం తి 15 10 76 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు పొందవచ్చును సీలు చేయబడిన టెండరు అదే రోజు 3.30 గంటలవరకు తీసికొనబడి 4 గంటలకు తెరవబడును ఎటి కారణములు తెలుపకయే టెండరు రద్దుచేయు అధికారము జనరల్ మేనేజరు కలిగియున్నారు

జనరల్ మేనేజరు.

పల్లిపోలు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం తాలూకా, గొల్లపోలు గ్రామ పంచాయితీకి 6 వీలు బారోస్ (Wheel Barrows) సప్లయ చేయుటకు టెండరు కోరబడుచున్నవి. వివరాలు టెండర్లు యీ గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచే 18 10.76 న రు 11 సోమవారం మధ్యాహ్నం 3 30 గంటలకు వచ్చు తీసుకొనబడును టెండరు పెట్టదలచుకొన్నవారు ముందుగా రు 100/- ల ధరావత్తు పంచాయితీ కార్యాలయములో చెల్లించి టెండరుఫారాలు రసీదు అతిసర్వి దాఖలు చేయవలెను. పదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3 30 గంటకు తెరువబడును మిగతా వివరములు అనగా వీలు బారోనమూనా వగైరా పంచాయితీ కార్యాలయము నందు చేయు వేళలో తెలుసుకొనవచ్చును

కార్యనిర్వాహక అధికారి.

గ్రామ పంచాయతీ కార్యాలయము నూతక్కి

టెండరు నోటీసు

Roc No. 13/ dt. 4-10-1976

గుంటూరు తాలూకా నూతక్కి గ్రామ పంచాయితీ ఏరియాలో రు 28 060/ ల విలువగల రబ్బీషరోడ్డు వగైరా పనులు చేయుటకు పంచాయితీ రిజిస్టర్డ్ కంట్రాక్టర్లనుండి సీలు చేసిన టెండర్లు తి. 20 10 1976 వ తేదీ బుధవారము సాయంత్రం 3 గంటల వరకు గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే స్వీకరించబడి హాజరైన టెండరుదార్ల సమక్షమున అదేరోజు సాయంత్రము 3 30 గంటలకు తెరవబడును టెండరు దాఖలు చేయగోరువారు ఎన్ ఎస్ ఎం లు రేటుపై నూటికి రు. 5/ ల చొప్పున టెండరు డిపాజిటు చెల్లించవలయును. టెండరు ఫారములు యితర వివరములు ఆఫీసు పని వేళలందు తెలుసుకొనవచ్చును

కె వీరరాఘవయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి.వెంకటేశ్వరరావు. ఎడిటర్ : పి.రాఘవాచారి,
ముద్రణ విశాలాంధ్ర ప్రెస్. విజయవాడ - 520004. R.No. 1138/75